యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ "Registered" VSP / 142 / 2018- 2020

RNI APTEL / 2006 / 17980

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

₹ : 5

CHRISTAVANAADU

TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM

ఎడిటర్ : వై.కనకరాజు

Br Y Kanaka Raju : 7981542666 / 9346960601
Br Y L Raviraju : 9985656511 Br Y Dhana Raju : 9866113513

CHRISTAVANAADU
Post Box No. : 2
AdarshNagar(Po)
Visakhapatnam - 530 040

Website : christavanaadu.weebly.com
christavanaadu@gmail.com | christavanadu@gmail.com
christavanaadu1@yahoo.co.in
facebook: christavanaadu

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

సంపుటి : 12 సంచిక : 15 2018 మార్చి 16-31 పేజీలు : 8

సత్యవాక్య పోరాటంలో... 12వ, సంవత్సరం.



జీవితంలో ఎవరేం చెప్పినా అవి సలహాలే. కాని, గురువు చెప్పారంటే అది శాసనం.

- చాగంటి కోటేశ్వరరావు




పరిశుద్ధ గ్రంథంలో మూటలు మూటలున్నాయి దేవుని మాటలు. అవి చదవడమే కాదు వాటిని నమ్మాలి.

-డా.జాయ్ చెరియన్
హైద్రాబాద్



ప్రపంచంలో అందరూ గొప్పవాళ్లు కాలేరు. కాని అందరిలోంచే గొప్పవాడు పుడతాడు.

- అల్లు అర్జున్
(జులాయి చిత్రంలో)




## పరిశుద్ధుడు


విశ్వవ్యాప్తంగా నేడున్న ఆధ్యాత్మిక గ్రంథాలలో ప్రత్యేక స్థానంలో పరిశుద్ధ గ్రంథముగా క్రైస్తవులు నిత్యము చదువు పరిశుద్ధ గ్రంథం. పరిగణింప బడుతుందనటంలో ఎటువంటి సందేహము లేదు. పరిశుద్ధ గ్రంథంకు గల ఎన్నో ఆధిక్యతలు తెలుసుకుంటున్న కొలదీ తెలుస్తూనే ఉంటాయి. అత్యధికంగా ప్రపంచ భాషలలో ముద్రింపబడిన గ్రంథంగా పరిశుద్ధ గ్రంథం గుర్తింపబడింది. పరిశుద్ధ గ్రంథమే ఎందుకు పరిశుద్ధ గ్రంథముగా మానవుల కియ్యబడిందని ఆలోచిస్తే అది అసామాన్యమైన విషయంగానే కనపడ్తుంది. క్రైస్తవులైతే దాన్ని దైవసంకల్పంగా భావిస్తారు. ఇంతకూ క్రైస్తవులమైన మన దగ్గర పరిశుద్ధ గ్రంథం రూపంలో ఉన్న పుస్తకం పరిశుద్ధమైనదా లేక అందున్న దేవుడు, ఆయన వాక్యం పరిశుద్ధమైనవా? అని ఆలోచిస్తే పుస్తకం ఎటువంటి పరిస్థితులలోను పరిశుద్ధమైనది కాదు సుమా ! 2లో

# సి యం వాగ్దానం నెరవేరేనా.. విశాఖ క్రైస్తవుల దశాబ్దాల కల తీరేనా!

తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవుల సమాధులకు స్థల కొరత తీరని వేదననే మిగులుస్తోంది. తెలంగాణ వరకు కాస్త పర్లేదనిపించినా.. ఆంధ్రలో మాత్రం ప్రతి జిల్లాల్లోనూ కొరత కొట్టొచ్చినట్లు అగుపడుతోందన్నది క్రైస్తవుల చర్చల్లో ఓ భాగమైంది. కొన్ని జిల్లాల్లో నాయకుల చొరవవల్ల ప్రభుత్వం వాగ్దానాలైతే చేస్తోందిగాని, సమాధులకై స్థలం మాత్రం ఇవ్వట్లేదన్నది నిజమంటున్నారు క్రైస్తవ పెద్దలు, నాయకులు. విశాఖలోనైతే దశాబ్దాల నుంచీ 'సమాధుల దొడ్డికి స్థలం కోసం ముఖ్యమంత్రులను కలుస్తూ.. సంబంధిత అధికారులను సంప్రదిస్తూనే ఉన్నారు. అయినా ఇదిగో అదిగో అంటూ జరుపుతున్న కాలయాపన మాత్రం దశాబ్దాలను దాటడం చోద్యంగానే ఉందంటున్నారు విశాఖ క్రైస్తవ నాయకులు, పాస్టర్లు, విశ్వాసులు.

ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంవత్సరంలోనే క్రైస్తవుల సమాధుల దొడ్డికి విశాఖలో స్థలకేటాయింపుకు ఆదేశాలిచ్చినా నేటికీ అది ఫలప్రదం కాలేదు. ఇక మిగిలింది ఒకే సంవత్సరం. ఆ తర్వాత ఎన్నికలే! క్రైస్తవుల అభిమానం చూడ గోనేందుకైనా చంద్రబాబు సమాధుల దొడ్డికి స్థలం కేటాయిస్తారన్న ఆశ కలిగున్నారు విశాఖ క్రైస్తవులు.





సమాధుల దొడ్డి నిర్వాహకులైన రెవ.జార్జి చీడి నిరంతరం స్థలం కోసం చేయని ప్రయత్నం లేదు. ఎక్కనిమెట్టు దిగని మెట్టు లేదన్నట్లు అహ ర్నిశలు కృషి చేస్తూనే ఉన్నారు. ఈ విషయంలో విశాఖ వాసుల మన్ననలను పొందుతు న్నారు. కాని, స్థలాన్ని సాధిస్తేనే దాన్నాయన నిలబెట్టుకోగలరు. సాధిస్తే విశాఖ క్రైస్తవులు మరువ లేని నాయకుల్లో ఆయనదో ప్రముఖ స్థానం కాగలదు! అలా జరగాలన్నదే విశాఖ క్రైస్తవుల ప్రార్థన. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏంచేయ నున్నారోనని విశాఖ క్రైస్తవులెదురుచూస్తున్నారు..

విజయనగరం

# ఎప్పుడో తెగింది... కలిపాడు యేసు!

సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్'లో 'సిలువ శక్తి మహోత్సవములు ఏప్రిల్ మొదటి తేదీవరకు జరుగుతున్నాయన్నది పాఠకులకు తెలిసిందే! అందులో భాగంగానే శ్రీమతి ఆశాజాన్ ఓ సాయంత్రంవేళ ప్రసంగించారు. ఆ ప్రసంగం వాక్యంలో ఆసక్తిగలవారిని మరింత బలపరుస్తుందన్నారు.

యేసు తన సువార్తా ప్రయాణంలో – ఎప్పుడో తెగిన బంధాన్ని తిరిగి కలిపిన విధానాన్ని వివరించారు ఆశాజాన్ 'సమరయ స్త్రీ' ఉదంతాన్ని ఉటంకిస్తూ!

క్రీస్తు పూర్వం సుమారు 730 సం॥ల క్రిందట జరిగిందని చెప్పబడే సంఘటన రాజులు రెండవ గ్రంథం 17:24–41 వరకు పరిశుద్ధ గ్రంథంలో చూడగలం. అందు యూదులకు సమరయులకు బంధం తెగిన సందర్భం కనబడుతుంది. ఆనాడు తెగిన ఆ బంధాన్ని తిరిగి పున:రుద్ధరించడానికే యేసు 'సమరయ స్త్రీ'ని తన ప్రయాణంలో కలిసారు. కలిసి ఆమెలో అనూహ్య మార్పులను తెచ్చారు. ఆమెనే ఆ ఊరికి సువార్తికురాలిగా మార్చారు. ఊరు మార్పుకు ఆమెనే కారణం చేసారు. తద్వారా అందర్నీ రక్షణలోకి నడిపారు. యోహాను సువార్తలో సమరయ స్త్రీ ఉదంతం మనందరకు మాదిరిగా ఉండాలి. అలాంటివెన్నో కార్యక్రమాలను చేసి చూపిన యేసు మనందరకు మాదిరి అగుట మన భాగ్యం అన్నట్లు వివరించారు శ్రీమతి ఆశాజాన్.



'క్రైస్తవనాడు' యాప్ 'గూగుల్ ప్లేస్టోర్'లో
ఫ్రీ డౌన్‌లోడ్ చేసుకోగలరు!

# రెవ.డా.బిల్లీగ్రాహం.. జ్ఞాపకార్థ ప్రార్థన!

● రెవ.టి.ఎ.ప్రభుకిరణ్ ప్రసంగం ● బాప్టిస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ నిర్వహణ
● వేదిక క్వ్యయంబి చర్చ్


విశాఖపట్నం క్వ్యయంబి చర్చ్‌లో రెవ.టి.ఎ.ప్రభుకిరణ్ ప్రసంగంతో రెవ.డా.బిల్లీగ్రాహం జ్ఞాపకార్థ కూడిక జరిగింది. ఫీల్డ్ కౌన్సిల్ తరపున కార్యక్రమాన్ని జరిపించి ఆద్యంతం పర్యవేక్షించారు రెవ.గొంపాన మాథ్యూపీటర్. ఈ కార్యక్రమంలో బిషప్ కె.ఆర్.సింగ్, డా.లూక్, రెవ.విల్సన్‌బాబు, బిషప్ సుధీర్ కె.మహంతి దంపతులు, బిషప్ రాజుబాబు దంపతులు, రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు, గాజువాక బాప్టిస్ట్ సంఘ పెద్ద పి.విజయ్‌కుమార్, సంఘ కాపరి రెవ.జి.ఐజియా తదితరులు పాల్గొన్నారు. ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ సంఘానికి ఎనలేని సేవలందిస్తున్న రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు పుట్టినరోజు ఆనాడే! అది తెలిసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలందించారు.



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్



రెవ.ఎం.పి.సొలొమోన్‌రాజు



రెవ.మాథ్యూ పీటర్

## అనేక తర్జనభర్జనల మధ్య.. విశాఖ బీచ్ వేదికగానే..
# గ్రేటర్ విశాఖ ఐక్య పునరుత్థాన వేడుకలు!

విశాఖపట్నం కల్వరి బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో గత కొన్నేండ్లగా గ్రేటర్ విశాఖ ఐక్య పునరుత్థాన వేడుకలు విశాఖ బీచ్ వేదికగానే జరిగేవన్నది విశాఖవాసులకు తెలిసిందే! ఈసారీ అలాగే జరపాలని కల్వరి సంఘం పెద్దలు రెవ.పి.వి.ప్రసాద్, రెవ.మాథ్యూపీటర్ తదితరులు భావించారు. ఐతే ఈసారి విశాఖ బీచ్‌ను మీటింగ్ కోసం ఇచ్చేందుకు అధికారులు ఒప్పలేదని తెలిసింది. మినిస్టర్ల సిఫారసులను చేసినా అధికారులు లక్ష్యపెట్టలేదన్నారు. ఈమధ్యే సినిమావాళ్లకు, క్రైస్తవ మీటింగ్‌కు అనుమతిచ్చారు అధికారులు. మేమెన్నో ఏండ్లగా చేస్తున్నాం మాకెందుక్విరని కల్వరి పెద్దలు ప్రశ్నించారు. ఎట్టకేలకు అనేక వ్యయ ప్రయాసలతో తర్జనభర్జనల మధ్య ఏప్రిల్ 1వ, తేదీన జరిగే మీటింగ్ కోసం బీచ్‌ను అనుమతించారని, అందుకు వారికి ఎంతో కృతజ్ఞతలు చెప్పారట కల్వరి పెద్దలు. (మీటింగ్ వివరాలున్న అడ్వర్టైజ్‌మెంట్ 8వ, పేజీలో)



రెవ.పి.వి.ప్రసాద్




రెవ.మాథ్యూ పీటర్

2

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

2018 మార్చి 16-31

# పరిశుద్ధుడు



(మొదటిపేజీ తరువాయి)

అందున్న దేవుడును ఆయన కుమారుడు వెరసి మన ప్రభువైన యేసుక్రీస్తు (వాక్యం) మాత్రమే పరిశుద్ధులుగా మనం భావించాలి. ఇక్కడే ఒక విమర్శ సర్వసాధారణంగా మనకు వినబడుతుంది. దేవుడు పరిశుద్ధుడంటే ఎవరికీ అభ్యంతరం ఉండదు గాని, ఈ విషయంలో యేసుక్రీస్తుని అనేకమంది అనేక రకాలుగా విబేధించుట మనం వింటుంటాం, చూస్తుంటాం. యేసుక్రీస్తుని ఎలా పరిశుద్ధునిగా చెప్పగలం అని పరిశుద్ధ గ్రంథం (చరిత్రలో ఆధారాలు గల గ్రంథం) ను పరిశీలిస్తే... ఆయన పుట్టుటలో పరిశుద్ధత, తల్లిదండ్రులకు లోబడి జీవించు విధానంలో పరిశుద్ధత కనపడ్తుంది. యవ్వన ప్రాయంలో కూడా దైవచిత్తాన్ని నెరవేర్చుటలో ఆయన అనుక్షణం తపించే విధానంలో ఎవ్వరూ ప్రశ్నించలేని పరిశుద్ధత.

తన మూడున్నర సంవత్సరాల దేవుని రాజ్య స్థాపనా సువార్త ప్రకటనలో ఎటువంటి ప్రలోభాలకు, మారణకాండలకు, యుద్ధాలకు, శరీరేచ్ఛలకు లోనుకానటువంటి పరిశుద్ధత. ఈ విషయాల్లో విమర్శకుల, మన జీవితాలెలా ఉంటున్నాయో ఒకసారి పరీక్షించుకొనుట సమంజసం. మానవుల పాపాలను కడిగివేయుటకు తన స్వరక్తాన్ని శిలువలో చిందించుటలోనూ, తద్వారా దైవ సంకల్పాన్ని ఇష్టంగా నెరవేర్చుటలోనూ తేటగా అగుపడే పరిశుద్ధత ఆయనకే సొంతం. శిలువ యాగంలో విపత్కర పరిస్థితులలో కూడా ఒక తల్లికి బిడ్డగా ఆయన తన తల్లిని శిష్యునికి అప్పగించుటలో చూపిన మానవోత్కృష్టమైన పరిశుద్ధత ఆయనది. అటువంటి పరిస్థితులు లోకంలో ఎవరికైనా ఎదురైతే ఏం చేస్తారు? ఆయనలా చేయగలరా? ఆలోచించండి! నేడు మనమెలాంటి జీవితం గడుపుతున్నాం. మన తల్లిదండ్రులెక్కడున్నారు. ఆ శిలువలో ఇష్టంగా తన ప్రాణం మనందరి పాపాల ప్రాయశ్చిత్తం కొరకు పెట్టునప్పుడు కూడా ఆయన గూర్చి " లేఖనం నెరవేర్చునట్లు" అని వ్రాయబడింది. శిలువపై నిస్సహాయస్థితిలో (దేవుడు చెయ్యి విడువగా) కూడా లేఖనాలను గుర్తించుకొనే విధానం అందరికి మార్గదర్శకం. లేఖనాల ను నెరవేర్చు అట్టి విధానం మానవులకు అసాధ్యమనిపించక మానదు. అయినా ప్రయత్నిస్తే సఫలీకృతులగుటకు అవకాశముంటుంది. నిస్వార్థంతో ఆ విధంగా మనము చేస్తే దేవుడే మనకు సహాయకుడై మనచే అట్టి కార్యాలను చేయించగలరు అని నమ్ముటయే విశ్వాసం. ప్రభువైన యేసుక్రీస్తు సిలువపై ఉన్నప్పటి పరిస్థితుల్లో ఇప్పుడు ఎవరైనా ఉన్నారా? లేరనే చెప్పొచ్చు.

మనమేం పరిస్థితుల్లో ఉన్నాం? మనకెంతవరకు లేఖనాలు గుర్తున్నాయి. ఎంతవరకు లేఖనాలను నెరవేర్చుటకు ఇష్టపడుతున్నాం? ఒక్కసారైనా మనజీవితాలలో ఆలోచిస్తున్నామా? మనలో అనేకులు సంవత్సరానికొకసారే దేవుని కార్యాలు గుర్తుంచుకొనేవారిగా కనబడ్తున్నారు. ఆయన శిలువపై చేసిన కార్యం మనదైనందిన జీవితాలలో అనుక్షణం గుర్తుంచుకోదగినది. ఆ కార్యమే ఆయన ఇష్టపడి చేయకపోతే నేడు ఆయన్ని లోక రక్షకునిగా మనం ప్రకటించుట దుస్సాహసమే.

తన మూడున్నర సంవత్సరాల సువార్తా జీవితంలో ఆయన చూపిన ప్రేమ, కనబర్చిన సహోదరభావం అనుదినం అనుక్షణం మన జీవితాలలో కనబర్చాలి.

లేకపోతే క్రైస్తవులుగా మనం పిలువబడుటకు అర్హులమా ? అని అనిపించక మానదు. ఆదివారం. మిగతా రోజుల్లో కూటములందును, ఎల్లప్పుడును ఆయనను మనకన్నీ అను గ్రహించమని అడుగువారిగా మాత్రమే మనముంటే ఆయన దృష్టిలో (లేఖనానుసారంగా) మనం వ్యర్థంగా మిగిలిపోతామనుటలో ఎటువంటి సందేహ మక్కరలేదు. ప్రభువైన యేసుక్రీస్తు తన జీవితకాలంలో నెరవేర్చిన వాటిని తెలుసుకొనుటకు మన చేతిలో పరిశుద్ధ గ్రంథముంది. అది చదివి ధ్యానించి మనబ్రతుకు కాలంలో అనుసరిస్తే చాలు మనమూ ఆయనలా దేవునికి పిల్లలంగా, ఆయనకు సహోదరీ సహోదరులంగా మారుతామనుట లేఖనానుసారం. ఇంతవరకూ ప్రభువు మనసెరిగి జీవించువారు అనేకులున్నారు. మనలో లేఖనానికి వ్యతిరేకంగా ఏవైనావుంటే మార్చుకొనుటకు ప్రయత్నించి

ఆయన కృపకు పాత్రులగుటకు ఇష్టపడదాం. మన నుండి తండ్రియైన దేవుడును, ఆయన కుమారుడైన యేసుక్రీస్తును కోరినదదేనని లేఖనాలు స్పష్టీకరిస్తున్నాయి. వారు పరిశుద్ధులుగా లేఖనాలయందు కన్పిస్తున్నారు. అవి చదువు మనమును పరిశుద్ధులుగా ఉండుటకు ఇష్టపడి లేఖనాలను మన జీవితాలలో ఘనపర్చుటకు ప్రయత్నిద్దాం! అందునిమిత్తమే కదా ప్రభువైన యేసుక్రీస్తు సదాకాలం మనకు తోడై ఉంటారని వాగ్దానం చేసారు. లేఖనాల్లో దేవుని కుమారునిగా కనబడినను తన బ్రతుకుకాలంలో ఆయన చూపిన పరిశుద్ధత మనకు మార్గదర్శకం కావాలి. అది ప్రకటించుటలో మన బ్రతుకులను పండించుకోవాలి. ప్రభువు అటువంటి సహాయం మనందరకును దయచేయాలని వేడుకుందాం.ప్రభువైన యేసుక్రీస్తె శక పురుషులని నేడు లోకమంతా తెలుసు. ఆయన్ని బట్టి కాలాలను లెక్కించుటను తెలిసిందే. అటువంటి ఆధిక్యతలు గల ఆయనపై ప్రపంచంలో మరెవ్వరిపై రాని విమర్శలు చేస్తున్నవారు అక్కడక్కడ కనబడ్తున్నారు. కొందరైతే వారి స్వంత ప్రచారం కోసం ఆ విధంగా విమర్శిస్తున్నారని విజ్ఞులు చెప్తున్నారు. ప్రసిద్ధి చెందిన వారనేకులుండగా క్రీస్తుపై మాత్రమే విమర్శలు . ఎవరేమన్నను ఆయనపై వచ్చిన ఎటువంటి విమర్శయూ నిరూపింపబడక వీగిపోతున్నాయి. అన్నిటినీ జయిస్తూ జయశాలిగా యేసుక్రీస్తు పరిశుద్ధతను ప్రపంచానికి తెలియజేయుచున్న పరిశుద్ధ గ్రంథంను క్రైస్తవులు కలిగియుండుట గొప్ప భాగ్యంగా పరిగణించుకోవాలి. ఇవే విమర్శలు ఇంకొకరిపై రాకుండుట మన కన్నులకు ఆశ్చర్యమే. ఒక వేళ వస్తే వారి పరిస్థితిఏమిటనేది కూడా ఆలోచించగదినదే. మనకైతే దేవుడు తన మహా కృపను బట్టి ప్రభువును, పరిశుద్ధులైన యేసుక్రీస్తను తన కుమారుని అనుగ్రహించినందుకు స్తోత్రములు చెల్లిద్దాం ! తండ్రియైన దేవునికి ప్రభువైన యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతా స్తోత్రములు చెల్లించుచున్నాము.

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.

STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS ABOUT 'CHRISTAVANAADU' FORTNIGHTLY TELUGU NEWS PAPER

FORM - IV (See Rule 8)

Place of Publication : Visakhapatnam
Periodicity of its Publication : Fortnightly
Printer's Name : Y. Kanaka Raju
Nationality : Indian
Address : 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040,
Publisher's Name : Y. Kanaka Raju
Nationality : Indian
Address : 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040,
Editors' Name : Y. Kanaka Raju
Nationality : Indian
Address : 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040,

I, **Y. Kanaka Raju,** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
( Y.Kanaka Raju )
Signature of the Publisher

# తలుపులు మూసేస్తే గోడలు పడగొట్టిన దేవుడు



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

ఎన్నో వందల సంవత్సరాలుగా అనేక తరాలుగా ఎదురుచూసిన వాగ్దాన దేశంలో కాలుపెట్టిన దేవుని ప్రజల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. అయితే ఎదురుగా ఉన్న యెరికో పట్టణద్వారం, లోపలి నుండి 'గట్టిగా మూయబడి ఉండటం' వారి ఆనందాన్ని అంతలోనే ఆవిరి చేసింది. మీరు కాలుమోపిన ప్రతి స్థలం మీరే అవుతుందన్న దేవుని వాగ్దానాన్ని నమ్మి (యెహోషువ 1:3) అంత దూరం వస్తే, కాలు మోపడానికి వీలు లేకుండా ఎదురుగా మూయబడిన ద్వారం దేవుని ప్రజల్ని వెక్కిరిస్తూ కనిపించింది (యెహోషువ 6:1) పైగా ఎక్కడానికి వీలు లేకుండా పర్వతాలంత ఎత్తైన ప్రాకారాలు ఆ పట్టణం చుట్టూ ఉన్నాయి. మరి ఈ పరిస్థితుల్లో విశ్వాసుల జైత్రయాత్ర ముందుకు సాగేదెలా? దేవుని వాగ్దానాలకు పూర్తిగా భిన్నమైన వాస్తవ పరిస్థితులు జీవితంలో ఎదురైతే ఏం చేయాలి? ఆనాడూ ఈనాడూ దేవుని పిల్లల సందిగ్ధం ఇది.

విశ్వాసయాత్రలో అడుగడుగునా అడ్డుపడడం, మనలను దేవునికి దూరంగా తరిమి కొట్టడం మన శత్రువైన సాతానుకు ఎంతో ఇష్టమైన కార్యం. అతని ఎదుర్కొంటూ మన విశ్వాస యాత్రను కొనసాగించాల్సి ఉంటుంది. ప్రతి అడుగులోనూ ప్రభువు నమ్మకత్వాన్ని అనుభవిస్తూ, ప్రతి అవరోధాన్ని ఆయన కృపాసాయంతో అవలీలగా అధిగమిస్తూ సాగేదే నిజమైన విశ్వాసయాత్ర. మూయబడిన యెరికో ద్వారాల్లాంటి ప్రతికూల పరిస్థితుల్లోనే మన విశ్వాసపు నాణ్యత నిగ్గుతేల్చబడుతుంది. యాత్ర ముందుకు సాగలేని పరిస్థితుల్లో దేవుని ప్రజల నాయకుడు యెహోషువ దేవుని మాటలు ఆలకించాడు. మీరేమీ హైరానా పడనవసరం లేదు, ఆ ప్రాకారాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ కేకలు వేయండి. అవన్నీ కూలిపోతాయని ప్రభువు చెప్పగా, దేవుని ప్రజలు సరిగ్గా అదే చేసారు. అంతా చూస్తూండగా పర్వతాలంత ఎత్తైన, బలమైన ప్రాకారాలు పేకమేడల్లా కుప్పకూలిపోయాయి. తరువాత దేవుని ప్రజలు అవలీలగా యెరికోలోనికి ఎక్కి వెళ్ళి దాన్నంతటినీ స్వాధీనం చేసుకున్నారు.

సాతాను చేయగలిగిందల్లా ఇష్టలేని వాళ్లను బయటికి తరమడం, వారిని లోనికి రానీయకుండా తలుపులేయడమే, కానీ సాతాను తలుపులు మూసేస్తే, చుట్టూ ఉన్న గోడల్ని పడగొట్టే బలవంతుడు మన దేవుడు. చుట్టూ ఉన్న గోడలు పడిపోయాక ఎంత గట్టిదైనా, మూసివేసినా, ద్వారానికి విలువేముంది? దేవుడిచ్చే పరిష్కారాలు అనూహ్యమైనవి, అద్భుతమైనవి. మూయబడిన తలుపులు ఎదురైతే గోడలు పడగొట్టమని ప్రార్థన చేద్దాం. తలుపులు వేసేశానంటూ విర్రవీగే సాతానుకు గోడలు పడగొట్టి బుద్ధి చెప్పే దేవుని శక్తిని మనం ఆశ్రయిద్దాం. వాగ్దాన దేశమంతా తప్పకుండా దేవుని ప్రజలమైన మనవశమే అవుతుంది. తలుపు గట్టిగా వేసి సాతాను ఎంతగా ప్రతిఘటించినా చివరికి గోడలు కూలడం ఖాయం. ఆ పట్టణమే కాదు, సంఘమంతా, దేవుని పరిచర్య దాని భారమంతా చివరికి దేవుని ప్రజలదే. ఆ సువర్ణ క్షణాల కోసం ప్రార్థించి ఎదురుచూద్దాం.

# నిత్యనివాసం



శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

పరలోకమే - నా పౌరసత్వమున్నదేశము - పవిత్రులుండునదె -
నా నిత్య నివాసము.
పరముజీవమునిచ్చు - పరమానందమొసగుదేశం - నా నిత్య నివాసము.
పసిడి సౌధాల - ప్రదీప్తకాంతులున్నదేశం - నా నిత్య నివాసము.
పరిశుద్ధులైన వారుండుదేశం - క్రీస్తుతో కూడ నిత్య రాజ్యమ్ము
సేతురచట అదె - నా నిత్య నివాసము.
పరిశుద్ధ పట్టణం - నా దేశం - నూతన యెరుషలేం - నా నిత్య నివాసము
పట్టణ పునాదులు - పండ్రెండు ముత్యములతో కట్టబడిన నా దేశము - నా నిత్య నివాసము
ప్రభావము - ఘనత - మహిమ - నిత్యము - గొఱ్ఱెపిల్ల క్రీస్తుకే నంచు పొగడబడుచున్న దేశము -
నా నిత్యనివాసము
ఫలములున్నదేశం - అవి నిత్యజీవఫలములు - నిత్యముండునదె - నా నిత్యనివాసము
పరలోకమందున్న నా దేవుని మహిమ గలది నా దేశం - ధగ ధగ మెరియు రత్నములుండునదె -
నా నిత్యనివాసము
ప్రకాశించుటకు -సూర్యుడు చంద్రుడుండని దేశం గొఱ్ఱెపిల్ల దీపకాంతి నిత్యముండునచుట అదె
- నా నిత్య నివాసము
ప్రభువులకు ప్రభువు - రాజులకు రాజు - సత్యవంతుడున్నదేశం - నా నిత్య నివాసము
ప్రభువే - ప్రకాశించుదేశం - యుగయుగములు - నిత్యముండునది నా దేశం - నా నిత్య నివాసం.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





బ్రదర్ వై కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్)

# ఆధ్యాత్మికం మేలు చేస్తుంది

ఆధ్యాత్మికాన్ని వెక్కిరించే తరం నేడు అన్ని చోట్లా కనబడుతోంది. టెక్నాలజీలో వెలిగిపోతున్నామనుకునే కొందరు ఆధ్యాత్మికాన్ని చిన్నచూపు చూస్తూ.. చులకనగాను మాట్లాడుతున్నారు. ఆధ్యాత్మికం ముసుగులో అన్ని మతాల్లోను అరాచకాలు జరుగుటే అందుక్కారణంగా భావించొచ్చు. ఏదేమైనా ఆధ్యాత్మికమన్నది లోకానికి మేలే చేస్తుంది గాని కీడు మాత్రం చేయదు. అదెప్పుడంటే – ఆధ్యాత్మికంగానే బ్రతుకుతూ దేవుని గురించి తెలిపేవారి జీవన విధానంలో దైవత్వం అగుపడినప్పుడు. అలా కనబడాలంటే – **ఆ యా బోధకులు దురాశాపరులై ఉండరాదు. తమ సామ్రాజ్య విస్తరణల కోసం భక్తుల సొమ్మును ఖర్చు చేయ మనసొప్పనివారై ఉండాలి. పక్షపాతం ఏకోశానా కనబర్చనివారై ఉండాలి. ప్రజా శ్రేయస్సుకై నాయకులకే సలహాలిస్తూ వారిని సక్రమ మార్గాన నడపాలి.** అలా వారిని నడపాలంటే వీరి జీవితాల్లో అక్రమాలకు తావివ్వనివారై ఉండాలి. విలాసాలు అంటే ఏంటో ఎరుగని వారిగా బ్రతుకు సాగించాలి. ఎవర్ని పడితే వారిని అడుక్కొనే వారిగాను ఉండరాదు. ఇలా ఎన్నో విధాలుగా వారు మంచి సాక్ష్యంగలవారిగా జీవించాలి. అలాంటివారి జీవితాలే తమ బ్రతుకులో ఇతరులకు దైవత్వాన్ని కనబర్చగలవు. ఇవన్నీ మీకు తెలిసినవే కావచ్చు, తెలియనివీ కావచ్చు! **ఆధ్యాత్మికాన్ని బోధించే వ్యక్తికే ఇట్టి అనేకమైన అర్హతలు ఉండాలంటే మరి మనం పూజించే దేవుడెట్టివాడై ఉండాలో** నన్నది ఆలోచిస్తారనే అనేకుల చర్చల్లోగల సారాన్ని మీకిలా తెలిపా!

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



# వీరా క్రైస్తవులు?!

**● ధనం కోసం యేసుక్రీస్తును ప్రక్కన పెడుతున్నవైనం! ● లాభార్జన కోసం సత్యం తెలిసినా అదీ విడుచుటకు పూనుకుంటున్న పాస్టర్లు, బోధకులు! ● మొదటి శతాబ్దంలో క్రైస్తవులను చూచి... 'భూమిని తలక్రిందులు చేయువారు' అన్న సాక్ష్యం నేడున్న వారిలో ఎంతమందికి ఉంది?**

అనేకులు, విశేషముగా సున్నతి సంబంధులును, అవిధేయులును వదరుబోతులును మోసపుచ్చువారునై యున్నారు. వారి నోళ్లు మూయింపవలెను. అట్టి వారు 'ఉపదేశింపకూడని వాటిని దుర్లాభముకొరకు ఉపదేశించుచు,' కుటుంబములకు కుటుంబములనే పాడుచేయుచున్నారు. ★

పై దేవుని మాటకి సాక్ష్యులను గూర్చే ఇపుడు మీరు చదువబోయేది!

ధనం... ధనం... మనిషి చేసిన కరెన్సీ నోటుకు ఆ మనిషే దాసోహమైపోవడం కడుశోచనీయం. క్రైస్తవేతరులు అలా ఉన్నా మనం ప్రశ్నించలేం గాని క్రైస్తవులు కూడా ధనానికి దాసోహమైపోవడం వారి భ్రష్టత్వానికి చిహ్నం. సత్యము అనగా వాక్యము తెలుసుకున్నా.. ధనం కోసం దానిని వదిలి వేయుట నేడు అనేకమంది క్రైస్తవులలో జరుగుతుంది. అందులో అత్యధికులు పాస్టర్లు, బోధకులే. ధనాన్ని ఇచ్చేవారు దేవునికి అనగా వాక్యానికి వ్యతిరేకులైనా వీరికి అనవసరం. వారిస్తున్న ధనమే వీరికి చాలు. వారి దుర్బోధలను వీరు ప్రచారం చేసేస్తుంటారు. వారిని అమాంతం ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కించేంతలా పొగడ్తలతో ముంచేస్తారు. ఆ ధనవంతుడు పొగడ్తలలో మునిగి ఇక అక్కడ్నుంచి దిగడు. ఆ ధనవంతుడు తన సంపాదన యావత్తు పోగొట్టుకున్నంతవరకు వారిని కనికరించరు. అప్పటి వరకు వీరి మనస్సు కుదుటపడదు. చివరకు అతగాడు అన్నీ పోగొట్టుకొని లేమిలోకి వెళ్లిన తరువాత నిర్దాక్షిణ్యంగా వదిలి వెళ్లిపోతారు. మోసగించుటలో ఇదో రకం. ఇంకొందరైతే విదేశాలలో యధార్థమైన సేవాతత్పరులుగా చలామణి అగుతూ అక్కడున్న వారిని స్పాన్సర్ చేయమని అడుగుతారు. వారు సేవకే కదాయని ఇస్తారు. ఇచ్చినదానిని ఇక్కడకు తెచ్చి వీరి దర్పం చూపిస్తారు. యథార్థంగా సేవ చేయమని వారిస్తే, అందులో 90శాతం వీరి సొంత ఖర్చులే! మిగిలిన దానితో సేవ చేస్తున్నామనిపిస్తారు. ఇదేం న్యాయం? ఇలా ధనాపేక్షకై వెంపర్లాడేవారు ఒక్కొక్కరూ ఒక్కోరకం. వీరందరూ క్రైస్తవేతరుల్లా ధనం కోసమే జీవిస్తున్నారే గాని దేవునికోసం కాదన్నది వారి జీవన విధానాన్ని చూస్తే ఇట్టే అర్థమైపోతుంది. ఇక క్రీస్తును నమ్మిన వీరికి, క్రీస్తును నమ్మని ఇతరులకు తేడా ఏంటి? మొదటి శతాబ్దంలో యేసుక్రీస్తు శిష్యులు కూడా వారి జీవితాల్లో ఒక్కొక్కరూ ఒక్కో విధంగా దేవుని కోసం జీవించారు. వారు చేసిన సేవ ఎటువంటి స్వార్థాలు లేకుండా దేవునికి మహిమార్థంగా జరిగినట్లు పరిశుద్ధ గ్రంథమే సాక్ష్యమిస్తుంది. వారూ క్రీస్తులా బ్రతికారు. తోటి సహోదరులను దేవునిలో అభివృద్ధి చెందేలా సహకరిస్తూ ప్రోత్సహించారు. వీరి విషయమై 'భూమిని తలక్రిందులు చేయువారు' ఇక్కడికీ వచ్చియున్నారని ఆనాడున్న ప్రజలే వారిని గూర్చి ఇచ్చిన సాక్ష్యమూ పరిశుద్ధ గ్రంథంలో చదువగలం. క్రీస్తులో వారి ప్రవర్తన ఆనాడు జీవించే జనులను ఆలోచింపజేసింది.. దేవునికి భయపడినట్లు చేసిందన్నదీ పరిశుద్ధ గ్రంథ సాక్ష్యమే. వారు దేవుని కొరకు, యేసుక్రీస్తు కొరకు అలాంటి సాక్ష్యం కలిగి జీవించారు. చివరకు సేవలో వారి ప్రాణాలను సహితం లెక్కచేయలేదని చదువగలం. తుదకు వారి జీవితాలు దేవుని చిత్తానుసారంగా ముగిసాయి. నేడున్న మనకు వారి జీవితాలే మార్గదర్శకాలు. అలా కాకుండా నేటి క్రైస్తవుల్లో కొందరు ధనంకోసం తలక్రిందులైపోతూ వారి జీవితాలకు సాక్ష్యాల్లేకుండా చేసుకుంటున్నారని విజ్ఞులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. ఇటువంటివారు ఎంతో కాలం నిలబడరనీ చెబుతున్నారు. దేవుడు ఇటువంటివారికి తగిన ప్రతిఫలం ఇచ్చుటలో వెనుదీయరని నేడెందరో అట్టివారి జీవితాలు సాక్ష్యాలుగా మనకు కనబడుతున్నాయి. దైవోగ్రత వల్ల వారు నాశనపాత్రులైపోతున్నారు. ఒక్కప్పుడు వారిని గౌరవించే ప్రజల్లో తర్వాతి కాలంలో చులకనైపోవుటా చూస్తున్నాం. అట్టి కోవలో ఎవరూ ఉండరాదన్నదే మా ఆకాంక్ష. అందుకు 'దేవునికి స్తోత్రము'. క్రైస్తవులకు దేవుని దగ్గరనుండి ఆశీర్వాదాలే రావాలిగాని శాపాలు కాదు. ఇది గ్రహించి క్రైస్తవులందరూ ముున్ముందుకు సాగాలి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :** 'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

మూఢ బోధలు మానాలి..!

# పరిశుద్ధ స్థలం.. ప్రవేశార్హత?!

- బిషప్ ఎం.ఎ.పాల్



● చెప్పులు వీడాలి అంటారు!

- 'చెప్పులు' విడుచుట అవసరమా? లేక 'చెడుతనం' విడుచుట అవసరమా? ఆలోచించాలి!

● అంగీలు.. అందెన్నో రకాలు. అవి వేసుకునే ప్రవేశించాలా?

- మనుష్యులు కల్పించిన పద్ధతులు, డ్రెస్‌కోడ్‌లతో పరిశుద్ధ స్థలంలో ప్రవేశించుట వల్ల జరిగేది ఏదీ లేదు. 'మీరు మీ పారంపర్యాచారాము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు (మత్త.15:6)' అవన్నీ అనవసర భ్రమల్లోకి మనల్ని తీసుకెళ్తాయి. దేవుని చూడాలంటే 'హృదయశుద్ధి' ఉండాల్సిందే 'హృదయశుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు (మత్తయి 5:8)' అని యేసు చెప్పారు. ఇది లేనినాడు మనమేమి చేసినా అవన్నీ వృధాయే.. వేషధారణే కాగలదు.

## ఇంతకూ పరిశుద్ధ స్థలమేది? ఎక్కడుంటుంది?

దేవుడు పాత నిబంధన కాలంలో రాయించినవెన్నో నూతన నిబంధన కాలంలో ఉన్న మనకు ప్రామాణికం కావన్నది గమనార్హం. నూతన నిబంధన అంతా రక్షణానుభవముగల ప్రతీవ్యక్తి దేవునికి ఆలయమే అని బోధిస్తుంది. ఓ రకంగా అది హెచ్చరిక. అనగా దేవుడు నీలో నాలో నివశిస్తున్నాడు కాబట్టి మనమెలా జీవించాలో ప్రతిక్షణం వాక్యం మనకు గుర్తుచేస్తుంటుంది. అలా ఉండకపోతే దేవునికి నివాసస్థలముగా మన దేహాలు ఉండుట అసాధ్యం. మనం ఏమాత్రం అపవిత్రతకు తావిస్తున్నా దేవునికి దూరంగా జరుగుతున్నామన్నది నిరంతరం గుర్తుంచుకొని జీవించాలి. దేవుని వాక్యాన్ని నింపుకొనుట ద్వారా అతి పరిశుద్ధ స్థలముగా అనగా దేవుని నివాస స్థలముగా మన హృదయాలు రూపాంతరం చెందుతున్నాయి. మనల్ని అలాంటి స్థితికి చేర్చేది కేవలం మన ప్రభువైన యేసుక్రీస్తు కృపే. పరిశుద్ధాత్మునితో అన్యోన్య సహవాసమే.

**'నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడి (1పేతురు 1:14)'** అన్న దేవుని మాట ఓ రకంగా హెచ్చరికకూడాను. అది అతి శ్రేస్థమైన అనుభవములోనికి మనల్ని నడిపిస్తుంది. ఎందుకంటే **'పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు (హెబ్రీ12:14)'** కాబట్టి. యేసు తన రక్తంద్వారా పరిశుద్ధుల్ని చేసి ఇప్పుడు మనల్ని ఇలా పిలుస్తున్నారు. **'పరలోకసంబంధమైన పిలుపులో పాలుపొందిన పరిశుద్ధ సహోదరులారా (హెబ్రీ3:1)'** అని పిలచి సర్వలోకానికి సువార్త చేసే పనిని మనకు అప్పగించారు. ఆ పిలుపును బట్టియే మనం ముందుగా వాక్యం ద్వారా పరిశుద్ధులము గావించబడుతున్నాము. వాక్యమైన యేసు మనల్ని నిరంతరం నడుపుతూ, సంరక్షిస్తూ, క్షేమాభివృద్ధి కలిగిస్తున్నారన్నది ఎల్లప్పుడు మనము గుర్తుంచుకోవాలి. అందుకై కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూనే ఉండాలి. దేవుడు మనకు కలిగిస్తున్న క్షేమాభివృద్ధిని లోకానికి సాక్ష్యంగా కనబరచాలి. దేవుడు మన నుంచి కోరేది అదే. అలా జీవిస్తున్న వారందరి హృదయాలు దేవుని వాక్యంతో నిండుతూ పరిశుద్ధత నుండి అతి పరిశుద్ధతను సంతరించుకుంటాయి. అట్టి పరిశుద్ధ స్థలాల్లోనే దేవుడు తన నివాసము ఏర్పరచుకొంటారు. అలా ఏర్పరచుకోవాలంటే మన హృదయాలను దేవుని వాక్యంతో నింపుతూ క్షేమాభివృద్ధి నొందాలి.. తద్వారానే మన దేహాలను దేవాలయాలుగా పరిశుద్ధాత్ముడే మలుచుతాడు. అలా జీవించుటే మనకు మేలు కలిగిస్తుంది. అనేకుల్ని దేవుని యొద్దకు నడుపుతుంది. ఆ విధముగా అనేక ఆత్మలను రక్షణలోకి నడిపించే మహద్భాగ్యానికి నోచుకుంటాము. అపుడే మనందరము లోకంలో నడిచే దేవాలయాలుగా భాసిల్లగలం. దేవుడట్టి జీవనాన్ని సంపూర్ణంగా ప్రసాదిస్తూ మనందరికి క్షేమాభివృద్ధి కలిగించుగాక! ఈ దీవెన మనలో నెరవేరాలంటే - ప్రార్థనా జీవితము.. వాక్యధ్యానము.. వాక్యాచరణా జీవితము మనకు నిరంతర సాధనయైయుండాలి.

**పరిశుద్ధ స్థలంలోనికి ప్రవేశించాల్సింది ఆయనా? లేక మనమా? పాత నిబంధనలో యాజకులే వెళ్లేవారు. క్రొత్త నిబంధనలో ఆయనే ప్రవేశిస్తున్నారు.**

దేవాలయపు తెర చిరుగుట వలన పరిశుద్ధ స్థలంలో ప్రవేశానికి అర్హత మనందరికీ కలిగింది. పరిశుద్ధ స్థల ప్రవేశానికి పాత నిబంధన వారికైతే పరిమితం. అనగా సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే. అదే క్రొత్తనిబంధనలోనున్న మనకైతే అపరిమితం. అనగా ప్రతిక్షణం.

<u>మన దేహం దేవుని ఆలయం :</u> మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి. - 1 కొరింథి. 6:19,20

'ఆయన ద్వారానే మనము ఉభయులము ఒక్క ఆత్మయందు తండ్రి సన్నిధికి చేరగలిగియున్నాము. కాబట్టి మీరికమీదట పరజనులును పరదేశులునై యుండక పరిశుద్ధులతో ఏకపట్టణస్థులును దేవుని యింటివారునై యున్నారు. (ఎఫెసీ. 2:18,19)'

దేవుని ఇంటివారైన మనది ఏ డినామినేషన్? లేక ఏ సంఘమనే కట్టడం? ఆలోచించండి! అది డినామినేషన్‌కో, కులానికో సంబంధించినది కాదు.

'క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడియున్నారు. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది. ఆయనలో మీరుకూడ ఆత్మమూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు. (ఎఫెసీ. 2:20 - 22)'. ఈ వాక్యంలో చెప్పబడినట్లు దేవుని నివాసస్థలంగా మనం కట్టబడుతున్నందుకు దేవునికి స్తుతులు చెల్లిద్దాం.

పాత నిబంధనలోని అతి పరిశుద్ధ స్థలంలో ప్రవేశించుటకు దేవుడు నియమించిన వస్త్రధారణ ప్రధాన యాజకునికి మాత్రమే పరిమితమైనది. అదీ సం॥నకు ఒక్కసారి మాత్రమే. <u>పాతనిబంధన వారు యాజకులు మాత్రమే.</u>
<u>నూతన నిబంధనలో మనం రాజులైన యాజకసమూహం.</u>

# ప్రకటన గ్రంథము 2



**'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు!
అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**

తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

3. ఈ గ్రంథమును చదువువారు వినువారు మరియు ఇందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారు ధన్యులు. (1:3, 14:13, 16:15, 19:9, 20:6, 22:7)
4. యోహాను సంఘములకు ఈ ప్రవచనములను వ్రాయుచు త్రియేక దేవుని శుభములను మొదటగా తెలియజేయుచున్నాడు.
   ఎ. వర్తమాన భూత భవిష్యత్ కాలములో ఉన్నవాడు అనగా తండ్రియైన దేవుని నుండి (1:4)
   బి. ఆయన సింహాసనము ఎదుట ఉన్న ఏడు ఆత్మల నుండి అనగా పరిశుద్ధ ఆత్మ నుండి (1:4. మరియు)
   సి. యేసుక్రీస్తు నుండి (1:5.) కనుక ప్రకటన గ్రంథములో దైవత్వమునందలి త్రిత్వమును చదువుచున్నాము.
5. 1:5 నుండి 1:10 వరకు యేసుక్రీస్తును గురించి పది విషయములు వ్రాయబడినవి.
   ఎ. నమ్మకమైన సాక్షి అనగా హత సాక్షి అనగా హత సాక్షి (ఫిలిప్పి 1:8, ప్రక 3:4, 1పేతురు 2:24, హెబ్రీ 3:2).
   బి. మృతులలోనుండి ఆదిసంభూతుడుగా లేచిన వాడు (1:5, 1కొరింథి 15:20–23).
   సి. భూపతులకు అధిపతి (1:5).
   డి. మనలను ప్రేమించినవాడు (1:6, యోహాను 3:16).
   ఇ. తన రక్తము వలన మన పాపములనుండి మనలను విడిపించినవాడు (1:6, మత్తయి 26:28, 1యోహాను 1:7).
   ఎఫ్. మనలను తండ్రియగు దేవునికి ఒక రాజ్యముగాను, యాజకులనుగాను చేసినవాడు (1:6, 5:10, 20:4–6).
   జి. మహిమయు ప్రభావము యుగ యుగములకు పొందనర్హుడు (1:6, యెషయా 9:6–7, దానియేలు 7:13–14, లూకా 1:32–33, ప్రకటన 11:15, 22:4–5)
   హెచ్. మేఘారుడుడై రానున్న వాడు (1:7, దానియేలు 7:13–14, మత్తయి 24:29–31, అపో॥కా 1:11, ప్రకటన 19)
   ఐ. తన్ను పొడిచిన వారికి ప్రత్యక్షము కానున్నవాడు (1:7, యోహాను 19:34).
   జె. భుజనులందరు ఆయనను చూచి రొమ్ము కొట్టుకొందురు. అనగా ఆయన దేవుడు (1:7, హెబ్రీ 1:8, యెషయా 9:6–7, యోహాను 1:1–2, అపో॥కా 20:28).
6. ప్రతి నేత్రము ఆయనను చూచును (1:7) అనగా యెరూషలేమునకు ఆయన దిగివచ్చునపుడు ఆ పట్టణము చుట్టూ ఉన్న ప్రజలు ఆయనను చూచెదరని అర్థము. (జెకార్యా 14:1–5). భూమి యొక్క దూర ప్రాంతముల వారు అతనిని తరువాత చూస్తారు. (యెషయా 2:2–4, 66:19–21, జెకార్యా 12:10).
7. భుజనులందరు ఆయన చూచి రొమ్ము కొట్టుకొందురు (1:7) అనగా ఇది యేసుప్రభువు ఈ లోకమునకు దిగివచ్చునపుడు యెరుషలేము పట్టణము చుట్టిముట్టి ఉన్న సైన్యమునకు చెందినది.
8. ప్రకటన గ్రంథము యొక్క సారాంశము 1:7 నందు చదువుచున్నాము (11:15–18, 19:11–21, 22:20).
9. ఈ ప్రకటన గ్రంథమునందలి ప్రవచనములు ఎలాంటి ప్రవచనములో మనము 22:7, 10, 18, 19 నందు చదువగలము.
10. 1:8 నందు యేసుక్రీస్తు యొక్క నిత్యత్వము గురించి చదువగలము (1:18,2:8, 21:6, 22:13, మీకా 5:1–2, యోహాను 1:1–2).
11. ప్రకటన 1:8 నందు అల్ఫా ఒమేగా అనగా అది గ్రీకు భాష నందలి మొదటి మరియు చివరి అక్షరములైయున్నవి. ఈ మాటలు ప్రకటన గ్రంథములో 4 పర్యాయములు వ్రాయబడి యున్నవి (1:8, 1:11, 21:6, 22:13 మరియు 1:17, 2:8 నందు ఈ అర్థము నిచ్చు మాటలు వ్రాయబడియున్నవి). 21:6 నందు ఉన్నమాట కాకుండా మిగతా చోట్ల వ్రాయబడినవి. యేసుక్రీస్తు సర్వాధికారియు దేవుడునగు ప్రభువునైయున్నాడు (1:8). సర్వాధికారి అను మాట మిగతా చోట్ల అనగా 4:8, 11:17, 15:3, 16:7, 16:14, 19:15, 21:22 నందు తండ్రియైన దేవునిగూర్చి వ్రాయబడి యున్నవి.

(మూడవ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)

**రచయిత గురించి..!**

డా.నిరీక్షణ కె.కంచర్ల హైందవ కుటుంబములో జన్మించి, ప్రభు క్రీస్తు దర్శనభాగ్యమొంది గత 28 సంవత్సరాలుగా దేవుని సేవలో ఉన్నారు. సంఘ కాపరిగా, బైబిలు ఉపాధ్యాయులుగా, సువార్తికులుగా, గీత రచయిత మరియు పద్యగాయకునిగా దేవుని సేవలందిస్తూ, టి.వి., రేడియో మరియు రచనల ద్వారా దైవసేవలందిస్తున్నారు.

స్వదేశంలోనూ, విదేశాలలో దేశీయ విద్యతోబాటు పలు వేదాంత విద్యలను అభ్యసించి ప్రజా చైతన్య సేవలో కొనసాగుతున్నారు. బైబిలు ఉపాధ్యాయులుగా గత 28 సంవత్సరాలలో వేలమంది యువతీ యువకులకు తర్ఫీదు చేసారు. వారిలో అనేకులు సంఘ నిర్మాతలుగా, సువార్తికులుగా, ఉపదేశకులుగా దేశ విదేశాలలో సేవలందిస్తున్నారు.

వీరికి తబిత గుళ్ళపల్లి గారితో వివాహమై రూత్ హర్షిత మరియు గీత్ హర్షిత కుమార్తెలతో కుటుంబమును, సేవను కొనసాగిస్తున్నారు. వీరి సతీమణి తబిత మరనాత చిల్డ్రన్ హోమ్ డైరెక్టరుగా సేవలందిస్తు సంఘ సేవలలో సహకరిస్తున్నారు.

## ఆధ్యాత్మిక విజ్ఞాన ధారావాహిక - 2

# అభ్యర్థన - ఆచరణ - ఆశీర్వాదము

### ఆయన మీతో చెప్పునది చేయుడి



**Dr. Nireekshana K. Kancharla**
MA., MBA., M.A., M.Div., M.Th., D.Min., (Ph.D. In Phil. AU. AP)
Director : **Maranatha Theological Seminary**
Hyderabad

సమస్తమునకు కారణభూతుడైన, సత్యదేవుని ప్రార్థించటం, విశ్వాసుల జీవితాలలో ప్రాముఖ్యమైన విషయం. అదే సమయంలో, ఆ దేవదేవుడు ఆజ్ఞాపించిన విధులను, కార్యాలను భక్తిశ్రద్ధలతో నిర్వర్తించడం కూడ మిక్కిలి ప్రాముఖ్యమైన విషయమే! ప్రాణులకు అన్నపానాలు ఎంత అవసరమో, విశ్వాసులకు అభ్యర్థన, ఆచరణలు కూడ అంతే అవసరం! గత సంచికలో ఇదే విషయాన్ని కొంతవరకు పరిశీలనతో ప్రారంభించాము. ఈ సంచికలో బైబిలు గ్రంథంలోని మరో కొంతమంది వ్యక్తులు, సందర్భాలద్వారా పై విషయాలను పునఃపరిశీలన చేద్దాం!

భూమి మీద నరులు విస్తరించి, విచ్చలవిడిగా విహరిస్తున్న కాలమది. దేవుడు వారిని ప్రేమించి, సరిచేయాలని చూచినా వారు దేవుని ప్రేమను పెడచెవిని పెట్టారు. అయితే, ఆ తరమువారిలో నోవహు దేవుని దృష్టికి ఇష్టుడై, ఆయన కృపనుపొందిన నీతిమంతుడుగా నివసిస్తున్నాడు. కష్టనష్టాలలో, పనిపాట్లలో తమకు నెమ్మదికలిగిస్తాడనే నమ్మకంతో, నోవహు తండ్రియైన లెమెకు, తన కుమారునికి నోవహు అని పేరు పెట్టాడు.

నీతిమంతులకు పరలోకవాసం, అవినీతిపరులకు నరకకూపం గమ్యాలుగా నిర్ణయింపబడినవి గాని గమనాలు, అనగా నరమాత్రుల ప్రవర్తనా విధానాలు, నియమావళి, నిర్ణయింపబడలేదు. ఆనాటి మానవులు అక్రమ మార్గాలననుసరిస్తూ, వారి హృదయాలోచనలు, క్రియలు చెడుతనంతో నిండి, దోషపూరితమైన జీవితాలు గడిపేవారు. దేవుడిచ్చిన నూట ఇరువది యేండ్ల ఆయువును, ఆయన నిరుపమాన కృపాకనికరాలను, అర్థవంతంగా అనుభవింపలేని దైన్యస్థితిలో, ఆయన సన్నిధికి దూరంగా అనిశ్చిత, అస్వస్థ జీవిత విధానాలతో, అగమ్యగోచరులై బ్రతుకుతుండేవారు!

అటువంటి క్రమశిక్షణారాహిత్యం ప్రబలిన ఆనాటి సమాజంలో నోవహు కుటుంబం నీతినియమాలతో, భయభక్తులతో, క్రమశిక్షణతో ఒక ప్రత్యేకతను సంతరించుకొని, ఆదర్శవంతంగా నిలిచింది! మనచుట్టూ ప్రతికూల పరిస్థితులు, దుష్టత్వము కలిగినవారు ఉన్నప్పుడు కూడ మనం పవిత్రంగా జీవించటం సాధ్యమేనని నోవహు నిరూపించటం అతని నిబద్ధతకు, భక్తికి తార్కాణం! అందుకు ఆ కుటుంబ యజమానియైన నోవహు యాజమాన్యం, కుటుంబ సభ్యుల సౌజన్యం ముఖ్యకారణాలు! నోవహు, అతని భార్య, షేము, హాము, యాపెతు అను అతని ముగ్గురు కుమారులు, ముగ్గురు కోడండ్రు, వెరసి ఆ కుటుంబసభ్యులు ఎనిమిది మంది. ఎవరి విధులు వారు సక్రమంగా నెరవేర్చారు గనుకనే, ఆనాడది ఆదర్శవంతమైన కుటుంబంగా, కుటుంబవ్యవస్థకు నిదర్శనంగా నిలిచింది. ఈనాడు అనైక్యముతో, అసంతృప్తిగా, అసమాధానంతో అతలాకుతలమవుతున్న ఎన్నో కుటుంబాలకు, నోవహు కుటుంబం ఒక మాదిరిగా ఉన్నదనుటం అతిశయోక్తి కాదు. "ఈ తరము వారిలో నీవే నా యెదుట నీతిమంతుడవై యుండుట చూచితిని (ఆదికాండం 7:1). చితిసారకపు మ్రానుతో నీకొరకు (నీ కుటుంబము కొరకు) ఓడను చేసికొనుము" అని నోవహుకు ఆజ్ఞాపించాడు (ఆదికాండం 6:14) ఆ దేవదేవుడు!

వ్యవసాయదారుడై, ఓడ నిర్మాణంగాని, దానికి కావలసిన వస్తుసామాగ్రి కాని, ఏమాత్రం తెలియని నోవహు దేవునియాజ్ఞకు యెదురాడినట్లు ఎక్కడ కనబడదు. ఆయన ఆజ్ఞను, ఆయన చెప్పిన ప్రతిమాటను, తప్పకుండ నెరవేర్చుటమే, వినయ మనస్కుడై చేయటమే తన కర్తవ్యంగా భావించాడు గనుకనే, నోవహు తన తరమువారిలో సమర్థ వంతుడై కుటుంబ యజమానిగా, దేవుని దృష్టిలో నీతిమంతుడుగా నిరూపింపబడినాడు. నోవహు కుటుంబసభ్యులు కూడ - ఓడను ఇంటిముందు నిర్మించటమేమిటి? మనం సంపాదించుకున్న నాలుగు రాళ్ళు, ఈ ఓడనిర్మాణానికి వ్యయం చేస్తే, తరువాత మన పరిస్థితి ఏమిటి? అసలు, ఈ వయసులో మీకీపనులన్నీ ఎందుకు? మానుకోండని మందలిస్తే, నోవహు చేయగలిగిందేమీ లేదు! అయితే వారు, నోవహు మాటను గౌరవించి ఎదురుచెప్పకుండ, అవసరమైన సహాయ సహకారాలు అందిచ్చారు గనుకనే, ఓడ నిర్మించబడి నోవహు కుటుంబం, సమస్త జీవరాశులు రక్షింపబడ్డాయి! అందుకే అది ఆదర్శవంతమైన, దైవ నిర్మితమైన కుటుంబం! మన సంతానం కూడ దేవుని చిత్తాన్నిగ్రహించి, నోవహు సంతానము వలె ప్రవర్తిస్తే మరిన్ని ఫలితాలు చూడగలం గదా!

సుమారు ఆరువందల యేండ్ల యీడుగల నోవహు ఓడ నిర్మాణవిధానాన్ని, అందులో నుంచవలసిన జంతు, పక్షి, కీటక, సమస్తజీవరాశుల వివరాలను, వారి ఆహారవివరాలను, దేవదేవుడు వివరిస్తూ ఉంటే, వినయంతో చేతులు జోడించి విన్నాడేతప్ప అడ్డుచెప్పలేదు, అవి తనకు అసాధ్యాలననూలేదు. అందుకే అతడు దేవుని దృష్టియందు కృపపొందిన వాడయ్యాడు (ఆదికాండం 6:8)

ఓడను చితిసారకపు చెక్క(GOPHER WOOD) తో, 3 అరలుగా నిర్మించి దాని వెలుపట, లోపట కీలు పూయాలి. ఆ ఓడను మూడంతస్థులుగా నిర్మించాలి. ఓడకు కిటికీ ఉండాలి. అది ఓడ పైభాగం నుంచి, మూరెడు క్రిందికి దింపి ముగించాలి. దానిప్రక్కనే ఓడ తపులు ఉండాలి. ఇక ఓడ కొలతలను పరిశీలన చేస్తే, పొడవు, వెడల్పు, ఎత్తులు తెలుగులో మూరలలో పేర్కొనబడ్డాయి. ఆంగ్లభాషలో ఈ మూరలను 'క్యూబిక్స్' అన్నారు. సైజు లేక పరిమాణము అనే అర్థమిచ్చే ఈ 'క్యూబిక్' పరిధిని, ఆరోజులలో, అనగా క్రీస్తుకు పూర్వం 1450 ప్రాంతంలో ఆ యా దేశాల వారు చిరు వ్యత్యాసాలతో నిర్వచించారు. కొందరు ఈ క్యూబిక్ పరిమాణం 18 అంగుళాలు పొడవు అంటే, మరికొందరు ఇది 22 అంగుళాలు ఉండవచ్చని తెలియజేశారు. ఏది యేమయినా, ఆ యా పరిశోధనల ఫలితంగా ఎక్కువమంది క్యూబిక్ అనగా 18 అంగుళాల పొడవనటమే సరియైనదని తేల్చటంతో ఆ కొలతనే నేడు పరిగణలోనికి తీసుకున్నారు. దాని ప్రకారం -

ఓడ పొడవు (300 మూరలు) = 450 అడుగులు
వెడల్పు (50 మూరలు) = 75 అడుగులు
ఎత్తు (30 మూరలు) = 45 అడుగులు

ఓడ ప్రతి అంతస్తు ఎత్తు 15 అడుగులు. మూడు అరలు (మూడు అంతస్తులుగా కట్టబడింది) అనగా ఒక్కొక్క అంతస్తు వైశాల్య 33,170 అడుగులు. కాగా మొత్తం మూడంతస్తుల వైశాల్యం 1,01,250 అడుగులు! ఓడలో ప్రవేశించిన పక్షి, కీటకాదులు కాక, మిగిలిన జంతు, పశు, మృగ జాతుల శరీర పరిమాణాలు, మనమెరిగినట్లు వాటికున్న సహజ నిర్మాణ పరిధిలో కాకుండ, ఒక గొట్టె పరిమాణంలో ఉన్నవాటినే నోవహు ఓడలో ప్రవేశపెట్టాడు గనుక ఆ యా జాతులన్నిటికి సరిపడే స్థల దొరికింది! ప్రస్తుత వివరణలో చెప్పవలసివస్తే, నోవహు ఓడ 14,000 టన్నుల బరువు మోయగలది. అది 500 గూడ్సురైలు పెట్టెల పరిమాణమంత ఉంది.

ఇంగ్లండులోని 'యూనివర్సిటీ ఆఫ్ లీసస్టర్' శాస్త్రవేత్తలు తమ పరిశోధనలలో, నోవహు ఓడలో 70,000 (డెబ్బదివేలు) జంతుజాలము నిలవటానికి స్థలము సరిపోతుందని తేల్చారు. మరికొందరు గొట్టెల పరిమాణంలో ఉన్న జంతువులు 1,25,000 ( ఒక లక్షా ఇరవైఅయిదు వేలు) నివసింపవచ్చునని నిర్ధారించారు. ఏది ఏమయినా దేవుడిచ్చిన ఓడ కొలతలు, నిర్మాణము ఆనాటి సమస్త జీవరాశులు (ఆడ, మగ జంటలు) పరిరక్షింపబడటానికి సరిపడా ఉన్నాయి.

*ఓడలో ప్రవేశించిన మనుష్యులు మరియు జీవరాశుల వివరములు -*

మనుష్యులు - 8మంది
పక్షులు - 17,400+
ప్రాకు జీవులు - 12,000+
పాలిచ్చు జంతువులు - 9,000+
జలచరాలు మరియు ఉభయ చరాలు -5000+
రెక్కలు, చిన్న కాళ్ళుగల పురుగులు - 2,00,000+ మరియు ఒక సంవత్సరానికి సరిపడే ఆహారం.

దేవుని ప్రణాళికలకు తిరుగులేదు. వాటిని అన్ని సందర్భాలలో మనం అర్థంచేసుకోలేకపోయినా దేవుడు నిత్య పరిపూర్ణుడు. విశ్వాసంతో ఆయనను అనుసరించాలి!

ప్రపంచ చరిత్రలో ఇంతవరకు చెక్కతో తయారుచేయబడిన ఇంతపెద్ద ఓడాలేదు, ఆమాటకొస్తే అప్పుడు లేదు, ఇప్పుడూ లేదు. జలప్రవాహ ఉధృతికి చెక్కతో నిర్మితమైన ఓడలు తట్టుకోలేవు. ఎటువంటి ఓడ నిర్మాణానుభవం లేని నోవహు, కేవలం దేవుని మాటను తు॥చ॥ తప్పకుండ పాటించడం వల్లనే ఓడను నిర్మించగలిగి, తనను, తనకుటుంబాన్ని, తన యొద్దనున్న జీవకోటిని మహాజలప్రళయ ప్రమాదం నుండి రక్షింపగలిగాడు. మనం కూడ దేవుని మాటను విని, ఆయన చెప్పినట్లు చేసినట్లయితే, ఎటువంటి క్లిష్టపరిస్థితులలోనైనా తప్పక రక్షింపబడతాము!

ఆ యా జంతు, పక్షి, కీటకాలకు, నోవహు కుటుంబానికి కావలసినంత ఆహారపానీయాలు అవసరం! నలువది దివారాత్రులు వర్షం కురుస్తూనే ఉంటుంది. అగాధజలాలు, ఆకాశపు తూములు విప్పబడతాయి. ఆ జలరాశి భూతలం మీద విస్తరించిన తరువాత, అవి యింకిపోయి, మరలా భూమి యధాతథంగా కనిపించటానికి ఎన్నిరోజులు పడుతుంది? ఈ మృగ, పక్షి, కీటక, జంతుజాలాన్ని ఎవరు కాపలా కాస్తూవుంటారు? చెక్కతో చేయబడిన ఓడ, మహా జలప్రవాహ ధాటికి తట్టుకుందా, లేక ముక్కచెక్కలైపోతుందా? ఆరువందల సంవత్సరాల వయసుగల నోవహు, ఈ కార్యాలన్నిటిని సమర్థవంతంగా నిర్వహింపగలడా, అనేది ఈనాడు మనకు కూడ అంతుచిక్కని విషయం! అయినా నిందారహితుడైన నోవహు, దేవుని యాజ్ఞకు లోబడి, ఎంతో ఓపికతో, ఆయన చెప్పినదంతా చేసాడు! నీతిమంతుడుగా నిలిచాడు! మనం కూడ ఎన్ని కష్టాలెదురైనా, దేవుని మాట విని, ఆయన చెప్పింది చేస్తే, కన్నీటితో ప్రార్థించి, ఎంత విజయాన్ని పొందగలమో అంత విజయాన్నీ పొందగలమని నిస్సంకోచంగా చెప్పవచ్చు.

నోవహు యొక్క వయసు ఆరువందలవ సంవత్సరం, రెండువ నెల, పదిహేడవ రోజున మహాగాధజలముల ఊటలన్నీ విడువబడ్డాయి. ఆకాశపు తూములు విప్పబడ్డాయి. నలువది పగళ్ళు, నలువది రాత్రులు ప్రచండవర్షం భూమిమీద అత్యధికముగా ప్రబలినందున పర్వతాలు కూడ మునిగిపోయాయి! సమస్త జీవజాలమూ నశించిపోయిందని చెప్పనవసరంలేదు కదా! నోవహుతో, ఓడలోనున్న అతని కుటుంబం, జీవజాలం మిగిలిపోయింది!

ఇక నోవహు, అతని కుటుంబం, జీవరాశులు ఓడలో ఎంత కాలమున్నారని నిర్ధారించే ప్రయత్నం చేస్తే - నోవహు ఓడలో ప్రవేశించే నాటికి అతని వయసు 600 సంవత్సరాలు! 2వ నెల, 10వ రోజున ప్రవేశించాడు (ఆదికాండం 7:4). నోవహు వయసు జలప్రళం విడుదలయ్యే నాటికి 600 సంవత్సరాలు! రెండవ నెల 17వ రోజున ప్రవాహజలాలు భూమి మీద ప్రవహించాయి (ఆదికాండం 7:11). నోవహు ఓడలోనుండి బయటికి వచ్చేనాటికి అతని వయసు 601 సంవత్సరాలు. రెండవ నెల 27వ రోజున వచ్చారు. అనగా నోవహు తన కుటుంబంతో, జంతుజాలంతో ఓడలోనున్న కాలం 1 సంవత్సరము 17 రోజులు! (ఆదికాండం 8:14).

"విశ్వాసమునుబట్టి నోవహు అదివరకు చూడని సంగతులను గూర్చి దేవునిచేత హెచ్చరింపబడి, భయభక్తులుగలవాడై, తన ఇంటివారి కొరకు ఒక ఓడను సిద్ధముచేసెను. అందువలన అతడు లోకము మీద నేరస్థాపన చేసి, విశ్వాసమును బట్టి కలుగు నీతికి వారసుడాయెను (హెబ్రి 11:7)

నోవహు దేవుని మాటవిని, ఆయన చెప్పినదానిని శ్రద్ధాసక్తులతో చేసి, ఆయన కృపకు పాత్రుడయ్యాడు! పరిసర పరిస్థితుల ప్రభావం తనమీద, తన కుటుంబం మీద ప్రసరింపకుండ, 120 సంవత్సరాలు తాను దేవునితో నడిచి, తన కుటుంబాన్ని దేవునిలో నడిపించిన నోవహు విశ్వాసపటిమ మెచ్చదగినది. దేవుని మాట కొరకు, ఆయన చెప్పింది చేయటం కొరకు, తన సమయాన్ని, సొమ్మును, సామర్థ్యమును వ్యయపరచిన నోవహు ధీరోద్దాత్తత శ్లాఘపాత్రము. దేవుడు చెప్పినట్లు చేసి, సత్ఫలితాన్ని పొందిన నోవహు వీరవిశ్వాసం ఆదర్శప్రాయం! మనం కూడ ప్రభువును ప్రార్థించి, ఆయన చెప్పినట్లుగా చేయాలి గాని, ప్రార్థన పేరుతో, బాధ్యతను విస్మరించటం, పైకి భక్తిపరులుగా వ్యవహరించటం, దైవసహాయం పొందటానికి అవరోధం.

ప్రస్తుతము నోవహు ఓడ టర్కీకి సమీపంలోని ఆరారాతు కొండపై 6,300 అడుగుల ఎత్తులో పూర్తిగా మట్టిలో కూరుకుపోయి కొన్ని గుర్తులతో దర్శనమిస్తోంది. దీనిని ఆధారాలతో ప్రఖ్యాత చరిత్ర పరిశోధకులు డా॥రాన్ వెయిట్ 1977లో ధృవీకరించారు. అయితే బైబిలులోని సంఘటనలు ఈ విధముగా నిరూపించబడినా లేకపోయినా సత్యములే.

ప్రియమైన పాఠకమహాశయులారా! దైవం, తనకు నిర్ణయించిన పనిని శక్తివంచన లేకుండా, ఎదురాడకుండ, విశ్వాసంతో, వినయంతో నెరవేర్చి, నోవహు సృష్టి విస్తరించటానికి కారకుడై, ఆశీర్వదింపబడి, చరితార్థుడయ్యాడు. మనం కూడ అనుదినం దైవాన్ని అభ్యర్థించటంతోపాటు, ఆయన చెప్పిన విషయాలను శక్తివంచన లేకుండ ఆచరించి, నోవహువలె ఆశీర్వదింపబడాలని మనఃపూర్వకంగా కోరుకుంటున్నాను!

చివరిగా ఒక్కమాట - ఈ ఆధునిక కాలంలో దేవుడు మనలను ఓడలు నిర్మించమని, సముద్రాలు దాటమని ఆజ్ఞాపించటంలేదు గాని విశ్రాంతిదినాన, సమయపాలనతో ఆరాధనకు రావటం, మనోవాక్కర్మలలో పవిత్రంగా ఉండి, అనుదినం ప్రభువుని స్తుతించటం, సంఘమును, సంఘ నాయకత్వాన్ని గౌరవించి, మన విద్యుక్తధర్మాన్ని నిర్వర్తించటం ఆయన చెప్పిన యిత్యాది కార్యాలు ఆచరించి, గొప్ప ఫలితాలు పొందాలని, ఆవిధంగా చేయటానికి ప్రభువు తన కృపను అనుగ్రహించాలని ఆశిస్తున్నాను ! - మరనాత. (సశేషం)

**Raj 'n' Raj's Charitable Trust**

**రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్**

Regd. No. : 297/2016 రి.నెం.: 297/2016

మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్ధిల్లుతూనే ఉంది. అలా వర్ధిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో.. మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే..

– బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ,
తెలుగు రాష్ట్రాలు.

ఫోన్ : 7981542666
9292006116



Website : rajnrajscharitabletrust.weebly.com Email : rajnrajscharitabletrust@gmail.com

# చిన్న వయసులోనే దురలవాట్లు..!
# ఆపై బాగుపడదామని సంఘాలకెళ్తే..?!



చిన్న వయస్సులోనే త్రాగుడుకు, వ్యభిచారానికి దొంగతనమునకు చెడు స్నేహాలునుబట్టి జీవితాన్ని పాడుచేసుకొంటున్నారు. చాలా కుటుంబాలలో శాంతి సమాధానంలేక బిడ్డలు తమ జీవితాలను పాడుచేసుకొంటున్నారు. కుటుంబ పరిస్థితి ఆ రీతిగా ఉంటే సంఘానికైన వెళ్ళి బాగుపడతారు అనుకుంటే సంఘ పరిస్థితి కూడా అదేరీతిగా ఉంది. సంఘాలలో కూడ నెమ్మది లేదు. దుర్బోధలు ఆకర్షణీయమైన బోధలు ప్రభువు వాక్యాన్ని చెప్పేదానికంటె కల్లబొల్లి కథలు చెప్పి వారి సంఘానికి ఆకర్షించుకొంటున్నారు. ప్రస్తుత కాలంలో సంఘ పరిస్థితులు చాలా బాధగా ఉన్నాయి. కొన్ని సంఘాలు క్షీణించిపోతుంటే, కొన్ని సంఘాలు దుర్బోధలకులోనై బెరి బెరి వ్యాధిలా ఉబ్బుతున్నాయి. అది వాపే గాని బలంకాదు. సంఘాలు వాక్యముచేత బలపరచబడాలి. సంఘ నాయకులు వాక్యప్రకారము సంఘాలను నడిపేటట్లుగా విశ్వాసులు ప్రార్థించాలి.

**(యేసు అనుచరులు పుస్తకంలో డా.పి.జోషి (హైద్రాబాద్) గారు రాసిన సంపాదకియంలో కొంత భాగాన్ని ప్రభువు (వాక్యం) లోమరింత బలపడేందుకు మీకిలా అందించాం -ఎడిటర్.)**

**కొత్తబట్టలు (ఫ్యాంట్స్, షర్ట్స్ & చీరలు మొదలగునవి) మిమ్మల్ని అడిగిందెవరు?**

## కొత్త బట్టలు పంచే వారికో మాట!
## మీ బట్టలు తీసుకున్నవారికి ధన నష్టం కలిగిస్తే ఏం లాభం?

కొన్ని సందర్భాల్లో కొందరు నూతన వస్త్రాలను పాస్టర్లకు, సువార్తికులకు, విశ్వాసులకు పంచుట తెలిసిందే. ఓ రకంగా అది మంచిదే! నాసిరకం బట్టలు పంచేవారి వల్లే తీసుకున్న వారికి ధననష్టం. బట్ట కంటే కుట్టుకూలీ ఎక్కువ ఇప్పుడు. తీసుకున్న వారి కుట్టుకూలీ పోతుంది నాసిరకం బట్టల వల్ల. **బట్టలతో పాటు కుట్టుకూలి ఇవ్వని వారు బట్టల్ని పంచకపోవుటే మేలు.**

శ్రేష్ఠమైనవే ఇతరులకు కానుకలివ్వాలని ఎరిగిన క్రైస్తవుల్లో ఎందరు మంచి బట్టలు ఇస్తున్నారు? ఆలోచించాలి! మెహర్బానీ కోసం బట్టలు పంచినా, పంచాలి కదాయని పంచినా ప్రయోజనం ఉండదు. ధరించేవి ఓ రకం.. పంచేవేమో చౌకబారువి. ఇదేం న్యాయం? దేవుడు అలాగేనా చెప్పారు? లేక దేవుని ఉద్దేశాలను వారికి ఎవరూ నేర్పుటలేదా? నేర్పినా అంత డబ్బు వృధా చేయడం మంచిది కాదనుకుంటున్నారా? అలాంటి పిసినార్లు, దైవ మనస్సు కలిగిలేనోళ్లు బట్టలు పంచుట మానేస్తే మంచిదన్న వాక్యమెరిగిన వారి మాట వినుట వారికే మేలు. లేకుంటే.. **'తగినదానికంటే తక్కువ ఇచ్చి లేమికి వచ్చు వారు కలరు'** అన్న దేవుని మాటే వారి యెడల తీర్పు తీరుస్తుంది. **'జీవంగల దేవుని చేతిలో పడుట భయంకరం'** అంటోంది మరో వాక్యం.. జాగ్రత్త సుమా! మీరట్టి కోవలో ఉంటే ఇకపైనైనా జాగ్రత్త పడతారనే ఈ వివరణ. అనేకమందికి నాసిరకం బట్టలు పంచి కుట్టుకూలి రూపాన వారికి ధన నష్టం కలిగించుట మానాలి. అనేకమందికి బదులు ఇవ్వగలిగినంత మందికి మంచి వస్త్రాలు కుట్టుకూలితో సహా ఇవ్వడం మంచిదన్న హితవు వినుట శ్రేయస్కరం. అలా ఇస్తే తీసుకున్నవారు సంతోషిస్తారు.. మీ కోసం ప్రార్థనా చేయకమానరు. నాసిరకంతో వారు నా నా ఇబ్బందులు పడతారు. అవి మీకు శాపాల్నే తేగలవు అన్నది వాక్యంలో పట్టున్నవారి వివరణ.

**అనేకమందికి బదులు ఇవ్వగలిగినంత మందికి మంచి వస్త్రాలు కుట్టుకూలితో సహా ఇవ్వడం మంచిదన్న హితవు వినుట శ్రేయస్కరం. అలా ఇస్తే తీసుకున్నవారు సంతోషిస్తారు.. మీ కోసం ప్రార్థనా చేయకమానరు. నాసిరకంతో వారు నా నా ఇబ్బందులు పడతారు. అవి మీకు శాపాల్నే తేగలవు అన్నది వాక్యంలో పట్టున్నవారి వివరణ.**



**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే... దుర్బోధకులకు చెక్ పెట్టే....?! అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...**

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# దప్పిక

దప్పిగొన్నట్లు పరిశుద్ధ గ్రంథంలో కొన్ని చోట్ల చదువుతుంటాం. ఎలా దప్పితీర్చుకొన్నదీ చదువగలం. ఆయా విషయాల్లో కొన్నిటిని చదువుతూ గ్రహించుకుందాం!

<u>సమ్సోను దప్పిక :</u> న్యాయాధిపతులు గ్రంథంలో సమ్సోనును గూర్చి వ్రాయబడిందాన్ని చూద్దాం..... గాడిదె దవడ యెముకతో సమ్సోను వెయ్యిమందిని చంపిన తర్వాత దప్పిగొన్నట్లు ఉంది. అతడు యుద్ధంలో అలసినవాడై మిక్కిలి దప్పిగొని యెహోవాకు ప్రార్థించాడు. మొర్రపెట్టాడు.

**యెహోవాకు మొర్రపెట్టి – నీవు 'నీసేవకుని' చేతి వలన ఈ గొప్ప రక్షణను దయచేసిన తరువాత నేనిప్పుడు దప్పిచేతను చచ్చి, సున్నతి పొందనివారి చేతిలోకి పడవలెనా? అని వేడుకొనగా దేవుడు లేహీలోనున్న ఒక గోతిని చీల్చెను, దాని నుండి నీళ్లు బయలుదేరెను. అతడు త్రాగిన తరువాత ప్రాణము తెప్పరిల్లి బ్రతికెను.** ★

పై వాక్యభావం మనం గ్రహిస్తే... ప్రభువైన యేసు సిలువపై జరిగించిన కార్యంలో కొంత గుర్తురాకమానదు. దాని గురించీ చూద్దాం. ముందుగా సమ్సోను మొర్ర గ్రహించుకుందాం. సమ్సోనుకు విజయాన్ని దేవుడే ఇచ్చాడని గ్రహించాడు. తద్వారా రక్షణలోకి వెళ్లాడు. శత్రువుల చేతిలో చావలేదు. అంతగా కాచి కాపాడిన దేవుడు దప్పిచే చంపుతాడని ఎలా భావించుంటాడు. దానిక్కారణం అవిశ్వాసమేగా! దేవుని తరపున పోరాడువారికి విశ్వాసమే ఆయుధం. అదెన్నటికీ మరువరాదు. బండను చీల్చి లక్షలాది ఇశ్రాయేలీయులకు నీరిచ్చినట్లు సమ్సోనుకు తెలియదంటే నమ్మలేం. ఎందుకంటే ఇశ్రాయేలీయుల తల్లిదండ్రులు వారి బిడ్డలకు చినాటి నుండే దేవుని ఆజ్ఞలను నేర్పుతూ పెంచాలని దేవుడు కట్టడ విధించారు. సమ్సోను తల్లిదండ్రులు భక్తి పరులే. కాబట్టే సమ్సోనును దేవుడు వారికి న్యాయాధిపతిగా నియమించారు. సమ్సోను తర్వాత మాట.... సున్నతి పొందని వారి చేతిలో పడవలెనా? అంత గొప్ప జయాన్నిచ్చిన దేవుడు చంపి, చచ్చిన తర్వాత అలా చేస్తాడన్న ఆలోచనే దేవుని పిల్లలమైన మనకెవరికీ రానేకూడదు. ఆ ఆలోచన సమ్సోను కొచ్చింది. కానీ సమ్సోను వేడుకొన్నట్లు తర్వాత వ్రాయబడిందాన్ని బట్టి దేవుడు నీళ్లిచ్చి బ్రతికించారు. మనమెట్టి బాధల్లోనున్నా, కొన్ని సమయాల్లో అవిశ్వాసం మనల్ని అధిగమించినా.... 'దేవుని వేడుకొంటే' ఆ వేడుకను ఆమోదించే ప్రేమామయుడే దేవుడని ఎరుగట మనకెంతో మేలుచేస్తుంది. ఇక సిలువపై మన 'ప్రభువైన యేసుక్రీస్తు' జరిగించిన విధానం చూద్దాం.

<u>**యేసుదప్పిక :**</u> జీవజలములనిస్తానన్న యేసుకే దప్పికంటే నమశక్యంగాదు. కానీ అది నిజం! ఆయన సిలువపై పలికినట్లు దప్పిగొనుచున్నానని వ్రాయబడిందాన్నే అనేకులు చదువుతూ బోధిస్తున్నారే గాని అంతకు ముందున్న వచనం చదివి గ్రహించినవారు తక్కువనిపిస్తుంది. 'లేఖనం నెరవేరునట్లు' అని వ్రాయబడిందాన్ని గూర్చి ఆలోచించి బోధించువారే క్రమంలో బోధించు బోధకులు. యేసు అట్టి స్థితిలోనూ లేఖనం నెరవేర్చుటకే ఇష్టపడ్డారు. అది మనకు మాదిరి. మనకు ఎదురయ్యే శ్రమల్లో చింతించకుండా చింతయావత్తు ఆయనపై వేయాలి. మనయందు ఆయనకున్న ప్రణాళికలే నెరవేరాలని అట్టి స్థితిలో మనమాలోచించగలగాలి. అట్టి వారియందే దేవుడు తన్నుతాను మహిమపరచుకోగలరు. సమ్సోనుకు యేసుకి ఎంత తేడా? ఇద్దరూ శరీరధారులే. దేవునిచే ఏర్పాటు చేయబడిన దేవుని సేవకులే! యేసు నిరంతరం దేవుని చిత్తం తనయందు నెరవేరాలని పరితపించిన వారుగా కన్పడ్తారు లేఖనాల్లో . ఇది మనకే కాదు గాని సర్వలోకులకన్నులకు సంభ్రమాశ్చర్యాలను కల్గించు సంగతి! ఆలోచించి గ్రహించగలవారికి. ఏమంటారు?

## పాఠకులకో సదవకాశం.. మీరే రచయితలు!

**దేవుని గురించి వ్రాయాలనుందా? అయితే పరిశుద్ధ గ్రంథంపై మీకొచ్చే తలంపులేవైనా మాకు తెలపండి. వాటిని లేఖనానుకూల శీర్షికగా మలచి 'క్రైస్తవనాడు' ప్రచురిస్తుంది. తద్వారా మీకొచ్చే దైవికతలంపులు అనేకులకు ఆదరణకర రచనలుగా మార్పుచెందుతాయి. అనేకులను ఆశీర్వాద పాత్రులనుగా మారుస్తాయి. తద్వారా మనకు ఆశీర్వాదాలు వస్తాయి. ఆ రచన మీ రచనగా మీ ఫోటోతోనే ప్రచురిస్తాం. పాఠకుల్లో రచనాశక్తి పెంపొందింపజేయాలన్నదే 'క్రైస్తవనాడు' కోరిక. తలంపు మీరు వ్రాసి పంపండి.. దాన్ని విస్తరించి ఉచితంగా ప్రచురిస్తాం. ప్రోత్సాహకానుక పంపుతాం.**

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# శరీరకార్యములు

రక్షింపబడిన విశ్వాసులు శరీరకార్యములను విసర్జించి ఆత్మానుసారముగా జీవించాలి. పరిశుద్ధ గ్రంథములో ఆత్మకార్యములు ఏమిటో శరీరకార్యములు ఏమిటో స్పష్టముగా తెలియజేయబడినవి. వాక్యమును అనుసరించి నీలో శరీరకార్యములు ఉంటే వాటిని విడిచిపెట్టి, శరీరమును దాని యిచ్ఛలతో కూడ సిలువ వేసి పరిశుద్ధాత్మతో నింపబడి ఆత్మానుసారముగా నడుచుకోవాలి.

**'నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా ఆపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు. శరీరకార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టివాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను. క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు.'**

– గలతీ 5:16,17,19–21,24

శరీరమునకు ఆత్మకును మధ్య ప్రతిదినము యుద్ధము జరుగుతూనే ఉంటుంది. ఈ నిరంతర పోరాటములో నీవు శరీరముపై విజయము పొందాలంటే పరిశుద్ధాత్మ శక్తితో నింపబడాలి. శరీరకార్యములను నెరవేర్చేవారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేరు; నరకపాత్రులవుతారు. శరీరకార్యములలో ఏ పాపము నీలో ఉన్నా నీ ఆత్మీయజీవితమును పాడుచేస్తుంది. కావున నీవు వీటిని తొలగించుకోవాలి.

**1) జారత్వము** : వివాహమునకు ముందు, వివాహానంతరం జరిగించే అక్రమ లైంగిక సంబంధమైన పాపములన్నీ జారత్వము క్రిందకే వస్తాయి. జారత్వము వలన కుటుంబములు పతనమైపోతాయి. జారత్వము జరిగించువాడు కేవలము బుద్ధిశూన్యుడు, తన స్వనాశనమును కోరుకొనువాడని వాక్యములో ఉంది. అనుదినము వార్తలలో అక్రమ సంబంధములు కలిగియుండి వ్యభిచారము జరిగించే వారిని గూర్చి చూస్తూనే ఉంటాము. జారత్వము నిన్ను నాశనము చేస్తుంది గనుక జారత్వమునకు దూరముగా పారిపోవాలి.

**2) అపవిత్రత** : పాపపు తలంపులు, శరీరేచ్ఛలు సహజముగా ప్రతి మానవునిలో కలుగుతూనే ఉంటాయి. వాటిని నెరవేర్చుకుంటూ పోతే నీలో అపవిత్రత చోటు చేసికుంటుంది. రక్షింపబడిన దేవుని బిడ్డలు యేసురక్త ప్రోక్షణలో శరీరేచ్ఛలను చెరపట్టి బంధించి నీ హృదయములు పవిత్రముగా కాపాడుకోవాలి.

**3) కాముకత్వము** : ఈ రోజుల్లో చూస్తే హోమోసెక్సువాలిటి, లెస్బిని జమ్ వంటి స్వలింగ సంపర్కము అనే పాపములు విస్తారముగా జరుగుతున్నాయి. ప్రజలు కామముతో కళ్లు మూసుకొని కామాంధులై వ్యభిచార పాపము చేస్తున్నారు. సొదొమ గొమొఱ్ఱలతో ప్రజలు ఈ విధమైన పాపము చేయుటవలన దేవుడు అగ్ని గంధకములతో ఆ ప్రదేశమును కాల్చివేశాడు. అది అంత భయంకరమైన పాపము. కాముకత్వమును నీ హృదయములో నుండి తొలగించుకోవాలి.



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైదరాబాద్)

**4) విగ్రహారాధన** : విగ్రహారాధన అంటే చెక్కబడిన విగ్రహములకు సాగిల పడటము మాత్రమే కాదు గాని దేవునికన్న ఎక్కువగా వేటిని ప్రేమించినా అవి నీ హృదయములో విగ్రహాలుగా నిలిచిపోతాయి. కాబట్టి నీ పూర్ణహృదయముతో పూర్ణాత్మతో దేవునినే ప్రేమించాలి. ఆయనే పూజనీయుడు, యుగయుగములకు దేవుడైయున్నాడు.

**5) అభిచారము** : అభిచారమంటే మంత్ర శక్తులను ఆశ్రయించడము. ఇట్టి పాపములను విడిచిపెట్టి సజీవుడైన జీవముగల దేవునినే ఆశ్రయించాలి. ఆయన ఎంతైన నమ్మదగిన దేవుడు. సర్వశక్తి గలిగిన దేవుడు. ఆయనకు అసాధ్యమైనది ఏదీలేదు. అందుకే దావీదు భక్తుడు దేవుడే నా ఆశ్రయము, ఉన్నత దుర్గము, రక్షణ శృంగము నా కొండ నా కోట ఆయనే అంటున్నాడు. దయ్యపు శక్తులైన మంత్ర తంత్రములు శకునములు నాశ్రయించకుండ దేవునినే ఆశ్రయించాలి.

**6) ద్వేషము** : విశ్వాసులలో ద్వేషము ఉండకూడదు. నీ హృదయం ప్రేమతో నింపబడాలి. యేసు ప్రభువు ఎవరినీ ద్వేషించలేదు. కాబట్టి నీవు ఎప్పుడూ ఎవరిమీద ద్వేషమును ఉంచుకోవద్దు. భార్య భర్తల మధ్యలో అభిప్రాయ భేదములు వచ్చి ఒకరిని నొకరు గాయపరచుకున్నా వెంటనే మరచిపోవాలి. క్షమించాలి. ఒకరినొకరు ప్రేమించుకోవాలి. పరిచర్య చేయాలి. అప్పుడే దేవుని కృప నీ పిల్లల మీద, కుటుంబము మీద ఉంటుంది. కొందరు భార్యాభర్తలు ద్వేషించుకొంటే కొన్ని సంవత్సరములు మాట్లాడుకోకుండ ఉంటారట. ద్వేషమున్న చోట దేవుని ఆత్మకార్యములు జరుగవు కాబట్టి ద్వేషము నీలోనుండి తొలగించుకోవాలి.

**7) కలహము** : ద్వేషమున్నచోట కలహము ఉంటుంది. కలహమునకు దూరముగా ఉండుట నరులకు ఘనత అని వాక్యంలో ఉంది. ఇంట్లో కలహించకూడదు. ఎవరైనా కలహిస్తే నీవు మౌనంగా ఉండి ప్రార్థించే దైవశక్తి పొందాలి. భార్యా భర్తలిద్దరు కలహిస్తే పిల్లలు ఏమైపోతారు. ఇంటి వాతావరణం అసమాధానముతో నిండిపోతుంది. అట్టి కుటుంబములపైకి దేవుని కనికరము ఎలా వస్తుంది? భర్త కలహిస్తే భార్య మౌనంగా ఉండి తగ్గించుకొని ప్రార్థించి క్షమాపణ అడిగితే దేవుని సమాధానము ఆ కుటుంబముపై దిగుతుంది. ప్రతి కుటుంబము పరలోకమునకు ప్రతిబింబముగా ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు. మాటకు మాట, దెబ్బకు దెబ్బ విశ్వాసులకు తగదు. వీటికి విశ్వాసులు దూరముగా ఉండాలి.

**8) మత్సరములు** : దేవుని బిడ్డలు ఏ వివాదములకు చోటివ్వద్దు. మత్సరమున్నచోట వివాదము, ప్రతి నీచకార్యముంటుంది. కావున నీవు వివాదములకు దూరముగా ఉండాలి.

**9) క్రోధములు** : కోపము వలన నీకు ఏ మేలు జరుగదు. నీవు కోపగించినప్పుడు నీ నరములు కండరములు బిగుసుకుంటాయి. బి.పి. ఎక్కువ అవుతుంది. నీ ముఖము వికారమయిపోతుంది. అందుకే కోపము మానుము; ఆగ్రహము విడిచిపెట్టుము; వ్యసనపడకుము అది కీడుకే కారణమని వాక్యంలో ఉంది. కాబట్టి కోపము విడిచిపెట్టి ఎల్లప్పుడు సంతోష సమాధానములతో జీవించాలి. చిన్న బిడ్డలు పోట్లాడుతారు; ఒకరినొకరు కొట్టుకుంటారు గాని మరుక్షణమే కలసిపోతారు. ఆలాగు చిన్నబిడ్డవలె నీ మనసు మారిపోవాలి.

**10) కక్షలు** : కొందరు ఎప్పుడో ఎవరో చేసిన తప్పును మనస్సులో పెట్టుకొని పగతో ప్రతీకారము తీర్చుకోవాలి. కక్ష సాధించాలనుకోవడం మంచిది కాదు. అది దైవ స్వభావమునకు విరుద్ధమైనది కాబట్టి నీలో నుండి తొలగించుకోవాలి. అన్నిటిని వెంట వెంటనే మరచిపోవాలి. క్షమించాలి. నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు.

**11) విమతములు** : విమతములు అంటే భిన్నాభిప్రాయములు. సాతానుడు విశ్వాసులను చెదరగొట్టుటకు నానారకములైన బోధలను వాని తంత్రములుగా వాడుతాడు. దేవుని వాక్యము ఏమి చెబుతుందో దానినే అనుసరించాలి. పరిశుద్ధాత్ముడే బోధకుడుగా, దేవుని వాక్యమే నీ బోధగా ఉండాలి. విమతములకు చెవి యొగ్గకూడదు.

**'మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడవును గాక'.** – గలతీ 1:8

దేవుని వాక్యమునకు భిన్నముగా ఉన్న దేనినీ నమ్మకూడదు. వాక్యము నీ పాదములకు దీపముగా నీ త్రోవకు వెలుగైయున్నది. కాబట్టి దేవుని వాక్యము నుండి వైదొలగి విభిన్న బోధల తట్టు తిరుగవద్దు.

**12) భేదములు** : కొందరు ఇతరుల మధ్యలో విభేదముల పుట్టించడమే పనిగా పెట్టుకుంటారు. కుటుంబములలో, సంఘములలో భేదములు పుట్టిస్తు ఐక్యతను పాడుచేస్తారు. కుటుంబములోనైనా సంఘములోనైనా ఐక్యత ఉన్నప్పుడే దేవుని ఆశీర్వాదము, శాశ్వత జీవము ఉంటుంది. (కీర్తన 133) విభేదములు పుట్టించడము సాతాను స్వభావము కావున నీవు వీటికి దూరముగా ఉండాలి.

**13) అసూయలు** : ప్రేమ లేకుంటే ఈర్ష్య, అసూయలు చోటు చేసుకుంటాయి. ప్రేమయందు నిలిచియుండని వాడు మరణమందు నిలిచియుంటాడు. వాడు హత్య చేయుటకు కూడ వెనుకతీయడు. హృదయములోనున్న కల్మషము వానిని ఆ విధముగా నడిపిస్తుంది. నీ మాటలు, క్రియలు, ప్రవర్తన మారిపోతుంది. కాబట్టి నీ హృదయంలో నుండి అసూయను తొలగించుకొని హృదయం ప్రేమతో నింపుకోవాలి.

**14) మత్తతలు** : మద్యముతో మత్తులై యుండకూడదని వాక్యం తెలియజేస్తుంది. విశ్వాసులు ఆత్మపూర్ణులై యుండాలి. విశ్వాసులు త్రాగుడుకు దూరముగా ఉండాలి. త్రాగినప్పుడు మత్తులో మునిగి వివేచన కోల్పోయి చేయరాని కార్యములు చేస్తావు; మాట్లాడకూడని మాటలు మాట్లాడుతావు. త్రాగుడు అనే బలహీనత వలన అనేక కుటుంబములు కూలిపోతున్నాయి.

**'ఎవరికి శ్రమ? ఎవరికి దు:ఖము? ఎవరికి జగడములు? ఎవరికి చింత? ఎవరికి హేతువులేని గాయములు? ఎవరికి మంద దృష్టి? ద్రాక్షారసముతో ప్రొద్దుపుచ్చువారికే గాదా, కలిపిన ద్రాక్షారసము రుచిచూడ చేరువారికే గదా. ద్రాక్షారసము మిక్కిలి ఎఱ్ఱబడగను. గిన్నెలో తళతళలాడుచుండగను త్రాగుటకు రుచిగా నుండను దానివైపు చూడకుము పిమ్మట అది సర్పమువలె కరచును. కట్లపాము వలె కాటువేయును. విపరీతమైనవి నీ కన్నులకు కనబడును. నీవు వెఱ్ఱిమాటలు పలుకుదువు. నీవు నడిసముద్రమున పండుకొనువానివలె నుందువు. ఓడకొయ్య చివరను పండుకొనువానివలె నుందువు. – నన్ను కొట్టినను నాకు నొప్పి కలుగలేదు. నామీద దెబ్బలు పడినను నాకు తెలియలేదు. నేనెప్పుడు నిద్ర మేల్కొందును? మరల దాని వెదకుదును అని నీవనుకొందువు.'** – సామెతలు 23:29–35

త్రాగుబోతులు దరిద్రులవుతారు కాబట్టి త్రాగుడు అలవాటు నీలో నుంటే దానిని విడిచిపెట్టాలి.

**15) అల్లరితో కూడిన ఆటపాటలు** : పెద్ద శబ్దముతో మ్యూజిక్, సినిమా పాటలు పెట్టుకొని పోకిరిచేష్టలు చేస్తు అల్లరితో కూడిన ఆటపాటలు విశ్వాసులకు తగవు. ఇటువంటి కార్యములున్న చోట దేవుని ఆత్మ ఉండదు.

**'మనము పోకిరిచేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితో కూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపూజలు మొదలైనవాటియందు నడుచుకొనుచు, అన్యజనుల ఇష్టము నెరవేర్చుచుండుటకు గతించిన కాలమే చాలును.'** –1 పేతురు 4:3

ఈ రోజులలో క్రైస్తవుల శుభకార్యములలో పెళ్లిళ్లు, పుట్టిన రోజులలో సినిమా పాటలు, అల్లరితో కూడిన ఆటపాటలుండటము సిగ్గుచేటు. రక్షింపబడిన తరువాత అన్యజనులవలె ఉండకూడదు. ప్రాచీన స్వభావమును విడచి నవీన స్వభావము ధరించుకోవాలి. నీ జీవితములో నీ ఇష్టము కాదు దేవుని చిత్తము నెరవేర్చాలి. గొఱ్ఱె, శరీరమునకు ఏదైనా మురికి అంటితే ఏదైనా చెట్టుకుగాని గోడకుగాని దాని శరీరమును రుద్దుకుంటూ మురికిని వదిలించుకుంటుంది. అంత వరకు అది నెమ్మదిగా ఉండదు. విశ్వాసులు గొఱ్ఱెలతో పోల్చబడ్డారు. నీకు ఏదైనా అపవిత్రత, లోకమాలిన్యము అంటుకుంటే యేసురక్తములో కడుగబడి పరిశుద్ధపరచబడాలి.

పైన పేర్కొనబడిన శరీర కార్యములలో ఏదీ విశ్వాసులలో ఉండకూడదు; ఉంటే ప్రార్థన ద్వారా తొలగించుకోవాలి. శరీర కార్యములు జరిగించేవారు దేవుని రాజ్యమునకు వారసులు కాలేరు. దేవుని ఉగ్రత అట్టివారిపైకి వస్తుంది. కాబట్టి శరీరకార్యములు జయించి ఆత్మానియమములలో నడుచుకోవాలి. దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గముతో శరీర కార్యములను చంపివేయాలి. దేవునికి లోబడి యుండి దేవుని వాక్యము ఎత్తిపట్టి అపవాదిని ఎదిరించాలి. అప్పుడు వాడు నీ యొద్ద నుండి పారిపోతాడు.

**'కావున భూమిమీదనున్న మీ అవయవములను, అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను, దురాశను, విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపి వేయుడి. వాటివలన దేవుని ఉగ్రత అవిధేయుల మీదికి వచ్చును.'** – కొలస్సీ 3:6

**'అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి; జారులైనను విగ్రహారాధికులైనను వ్యభిచారులైనను ఆడంగితనముగల వారైనను పురుషసంయోగులైనను దొంగలైనను లోభులైనను త్రాగుబోతులైనను దూషకులైనను దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు. మీలో కొందరు అట్టివారై యుంటిరి గాని, ప్రభువైన యేసుక్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి."** – 1 కొరింథీ 6:6–11

ఎవరు కూడ పుట్టుకతో పవిత్రులు కారు. యేసు రక్తము చేత మనము కడుగబడి పరిశుద్ధ పరచబడ్డాము. కావున నీవు ఇక పాపము జోలికి పోకూడదు. ప్రాచీన స్వభావమును వదిలిపెట్టి నవీన స్వభావమును ధరించుకోవాలి.

**'కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశలవలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదలుకొని మీ చిత్తవృత్తియందు నూతన పరచబడినవారై, నీతియు యథార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీనస్వభావమును ధరించుకొనవలెను.'**

– ఎఫెసీ. 4:22-24.

# LIVING WORD Theological College

Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

- Bishop Dhanraj Kota, Chairman, LWT College.



**Offers**

Bachelor of Theology
2 Years Residential Course

**Qualifications**

Born Again & Inter Pass

**Contact for**

Application & Prospectus

# 101, YMCA Complex,
Sarojini Devi Road,
Secunderabad - 500 003
Ph : 040 27804433
njmoffice@gmail.com

Director : Rev.Dr.Dhanraj Kota
9849272313


PARTNERING WITH YOU IN PURSUING YOUR CALL










## విజయనగరం సిమ్స్ చర్చ్‌లో సిలువ శక్తి మహోత్సవములు









14-02-2018 నుండి 1-04-2018 వరకు సిమ్స్ సంఘంలో లెంట్ డేస్ ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు పాల్గొనే అవకాశముంది.

పాస్టర్ & హో. ప్రెసిడెంట్ : రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్,
సెక్రటరీ : సంఘమిత్ర డా.ఆర్.ఎస్.జాన్,
ట్రెజరర్ : రెవ.ఎం.ఎ.నాయుడు




TV ద్వారా వాక్యపరిచర్య
వాక్యాన్వేషణ
ప్రపంచమంత ఉన్న క్రైస్తవులను ఆదరించుచున్న ఏకైక TV ప్రోగ్రామ్

ప్రసంగరత్న, దైవదాసులు
రైట్. రెవ. డా॥ పోల్సపల్లి శామ్‌కుమార్ గారు
దైవదీవెన ఆడియో, వాక్యాన్వేషణ, వీడియో వర్తమానికులు.

ప్రతి రోజు

| | | | |
|---|---|---|---|
| ఆదివారం | ఉ॥ | 7.00 గం॥లకు | ప్రార్థన TV లో (VSP) |
| ఆదివారం | రా॥ | 7.00 గం॥లకు | ప్రేమసాక్షి TV లో |
| సోమవారం | రా॥ | 7.30 గం॥లకు | గాస్పల్ TV లో |
| మంగళవారం | ఉ॥ | 7.00 గం॥లకు | హెవెన్ TV లో |
| బుధవారం | ఉ॥ | 9.00 గం॥లకు | శుభవార్త TV లో |
| గురువారం | మ॥ | 12.00 గం॥లకు | ఆరాధన TV లో |
| శుక్రవారం | ఉ॥ | 9.00 గం॥లకు | ప్రార్థన TV లో (VZD) |
| శనివారం | ఉ॥ | 9.00 గం॥లకు | బర్‌జోనా TV లో |

వీక్షించండి... దైవ జ్ఞానం పొందండి

SAM KUMAR INTERNATIONAL MISSION
✆ 9666444222 www.aptu.org.in



DOWNLOAD FREE !
'CHRISTAVANAADU' App
@ GOOGLE PlayStore



ఆయన ఇక్కడ లేడు, ఆయన లేచియున్నాడు - లూకా 24:6

గ్రేటర్ విశాఖ ఐక్య పునరుత్థాన వేడుకలు

Local Churches of Visakhapatnam Present

UNITED EASTER CELEBRATIONS

R. K. BEACH VOLLEYBALL GROUNDS, VISAKHAPATNAM

ఏప్రిల్ 1, 2018 (ఆదివారం) సా॥ 5:30 గం॥లకు

ఆర్.కె. బీచ్ వాలీబాల్ గ్రౌండ్స్, విశాఖపట్నం



ప్రసంగికులు
రెవ. డా. ఇ. డి. రాజా సింగ్ ఎలియాస్
జనరల్ సెక్రటరీ, ఐ.ఇ.యం., బెంగుళూరు

వివరములకు : కల్వరి బాప్టిస్టు చర్చి, విశాఖపట్నం - 4. ఫోన్ : 2502806




Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.